

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 203 | ది. 18-10-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 203 | Date : 18-10-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రమేశ్ ప్రమాణ స్వీకారం







**అమరావతి,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా గౌరవ జస్టిస్ దొనాడి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈమేరకు శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రమేశ్ చే న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. గతంలో ఎపి హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. మరలా ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా తిరిగి బదిలీ కావడంతో ఆయనతో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ, అదనపు అడ్వకేట్ జనరల్ ఐ సాంబశివ ప్రతాప్, రిజిస్ట్రార్ జనరల్ వైవిఎస్బిజి పార్ధసారథి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాధ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పలువురు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తును మార్చేది సంస్కరణలే: సీఎం చంద్రబాబు

- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ క్యాంపైన్ కాంపిటిషన్లో గెలుపొందిన విద్యార్థులను కలిసిన ముఖ్యమంత్రి
- విజేతలకు సర్టిఫికెట్లు అందచేసిన సీఎం





**అమరావతి,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా.. సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వడ్డెర్లకు మైనింగ్ లీజుల విధానం సిద్ధం చేయండి

- రాష్ట్రంలో ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం
- మైనింగ్ లో శాటిలైట్, డ్రోన్ చిత్రాల ద్వారా విశ్లేషణ
- గనులు, ఉచిత ఇసుక విధానంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు




**అమరావతి,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్ధిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.

**వడ్డెర్లకు మైనింగ్ లీజులు కేటాయింపుపై మార్గదర్శకాలు రూపొందించండి ..** వడ్డెర్లకు మైనింగ్ లీజుల కేటాయింపు అంశంపై విధానాన్ని తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వడ్డెర్లు, సొసైటీలకు 15 శాతం మేర గనుల్లో రిజర్వేషన్ కల్పించే అంశాన్ని వచ్చే కేబినెట్ లో చర్చించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. సీనరేజి, ప్రీమియం మొత్తాల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని ఆదేశించారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు. రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు.

# సీఎంపై క్యాబినెట్ ఫైర్

## రెండుగా చీలిన మంత్రివర్గం..

- రేవంత్, పొంగులేటిపై విరుచుకుపడిన మంత్రులు
- కొండా సురేఖకు మద్దతు ప్రకటించిన పొన్నం
- బీసీ మంత్రిపై సర్కారే కక్షగడితే ఎలా అని ప్రశ్న
- ప్రతిపక్షాలకు ఆయుధం ఇవ్వొద్దని అభ్యర్థన
- పొంగులేటి రాఘవ కంపెనీపై మంత్రుల ఫైర్
- పనులన్నీ ఆ సంస్థకే ఎట్లిస్తరని భట్టి నిలదీత
- ఆ కంపెనీకి చెల్లింపుపై విచారణకు వివేక్ పట్టు
- మంత్రుల అటాక్‌తో నిర్ఘాంతపోయిన సీఎం
- రాఘవ కంపెనీకి బిల్లుల చెల్లింపుపై విచారణ చేయిస్తామని ఎట్టకేలకు ప్రకటించిన రేవంత్



**హైదరాబాద్,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** రెవెన్యూ మంత్రి పొంగులేటి వ్యవహారాలు, ఆయనకు సీఎం మద్దతు, కొండా సురేఖ ఉదంతం.. వంటి పరిణామాలతో రాష్ట్ర క్యాబినెట్ రెండుగా చీలిపోయింది. ఆయన కుటుంబానికి చెందిన రాఘవ కన్స్ట్రక్షన్‌కే అన్ని కాంట్రాక్టులు అప్పజెప్పడంపై గురువారం జరిగిన క్యాబినెట్ భేటీలో మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో క్యాబినెట్ ఎజెండా పక్కకు పోయి, పొంగులేటి కాంట్రాక్టులు, ఖజానా చెల్లింపుల పైనే చర్చ జరిగినట్టు సమాచారం. గురువారం సచివాలయంలో మంత్రివర్గ సమావేశం వాడివేడిగా జరిగింది. తొలుత 42 శాతం బీసీ రిజర్వేషన్లపై చర్చ ప్రారంభించగానే మంత్రి పొన్నం ప్రభాకర్ కల్పించుకొని.. కొండా సురేఖ ఇంటిపైకి అర్ధరాత్రి వేళ పోలీసులను పంపడంపై అభ్యంతరం వ్యక్తంచేసినట్టు తెలిసింది. రాజకీయంగా తమకు అన్యాయం జరుగుతున్నదని బీసీలు ఆందోళనలు చేస్తున్న వేళ బీసీ మంత్రిని లక్ష్యంగా చేసుకోవడమేంటని ప్రశ్నించినట్టు సమాచారం. క్యాబినెట్ నుంచి ఆమెను బర్తరఫ్ చేస్తారని, ఆమెకు ప్రొటోకాల్ తొలగిస్తారని, సెక్యూరిటీ కుదించారన్న వార్తలు బీసీల్లో పెద్దఎత్తున చర్చకు దారితీశాయని ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఇటువంటివి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తాయని, పోలీస్ ఉన్నతాధి కారులు సంయమనంతో వ్యవహరించాలని, మంత్రిపై దురుసుగా ప్రవర్తించడం సరికాదని అన్నట్టు తెలిసింది. ఇది ప్రభుత్వంపైనా, పార్టీపైనా తీవ్ర ప్రభావం చూపుతుందని మండిపడినట్టు సమాచారం. మంత్రుల పీఏ, సీఎస్, ఓఎస్డీ, సహాయ సిబ్బందిని తొలగించే సమయంలో వారికి కనీస సమాచారం ఇవ్వకపోవడం ఎంతవరకు సబబని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాబినెట్‌లో నిలదీసినట్టు తెలిసింది. సొంత ప్రభుత్వంలోని మంత్రిపై మనమే ఇలా వ్యవహరిస్తే ప్రతిపక్షాలకు ఆయుధం ఇచ్చినట్టు అవుతుందని, దీంతో వారు మరింత రెచ్చిపోతారని ఆవేదన వ్యక్తంచేసినట్టు సమాచారం. బీసీ బిల్లుకు ఆమోదం లభించకపోవడం, స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ అంశం తేలకపోవడం, దీనికి తోడు బీసీ మంత్రులపై ఇలాంటి ఆరోపణలు, దాడులు ఎంతమాత్రం సమర్థనీయం కాదని ప్రభాకర్ చెప్పగా, బీసీ మంత్రులు ఆయనకు మద్దతు తెలిపినట్టు తెలిసింది. మేడారం జాతర జాతరకు సంబంధించిన రికార్డులను ఆగమేఘాల మీద ఆర్‌ఎండ్‌బీ శాఖకు అప్పగించాల్సిన అవసరం ఏముందని మండిపడినట్టు తెలిసింది. ప్రభాకర్ మాట్లాడుతుండగానే జోక్యం చేసుకున్న మరో మంత్రి భట్టివిక్రమార్క.. మిషన్ భగీరథ పథకం ప్రజా ప్రయోజనం లేని పథకంగా మారిందని ఆవేదన వ్యక్తంచేసినట్టు సమాచారం. మిషన్ భగీరథపై బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని నిందిస్తూ ఇప్పుడే అవే మిషన్ భగీరథ పనుల్లో రాఘవ వాటర్ వర్క్స్‌కు మరో మరో మూడు పనులు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడం ఏంటని నిలదీసినట్టు తెలిసింది.

**ఆ డబ్బులేవో ఉద్యోగులకిస్తే బాగుండేది..** టీ విరామం తర్వాత కూడా సమావేశంలో ఇదే చర్చ కొనసాగింది. పెద్ద కాంట్రాక్టర్లకు ఇటీవల రూ. 2 వేల కోట్లు విడుదల చేశారని, కానీ చిన్న కాంట్రాక్టర్లను, జీతాల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ ఉద్యోగులను మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు మంత్రులు మండిపడినట్టు తెలిసింది. మంత్రి వివేక్‌కు తోడుగా పొన్నం ప్రభాకర్ కూడా చర్చను కొనసాగించారని తెలిసింది. అంతేకాదు, పొంగులేటికి చెందిన ఓ సంస్థకు పనుల అప్పగింతపైనా చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రులందరూ ఒక్కసారే పొంగులేటిపై విరుచుకుపడటంతో తప్పని పరిస్థితుల్లో.. పొంగులేటికి చెందిన రాఘవ సంస్థ ద్వారా గతంలో జరిగిన పనులపై విచారణ జరిపిస్తామని ప్రకటన చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఒకరిద్దరు మంత్రులైతే తాము రూ. 5, రూ. 10 లక్షల బిల్లుల కోసం కూడా పడిగాపులు కాయాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేసినట్టు సమాచారం. మంత్రులందరూ మూకుమ్మడిగా దాడికి దిగడంతో ఏం చేయాలో అర్థంకాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చాలాసేపు మౌనంగా ఉండిపోయినట్టు తెలిసింది. కాసేపటికి తేరుకుని బిల్లుల చెల్లింపు, పొంగులేటి కంపెనీలకు బిల్లుల మంజూరులో ప్రాధాన్యం ఇస్తున్నారన్న ఆరోపణలపై తాను విచారణ చేయిస్తానని, ఆయనకు అప్పగించిన ప్రాజెక్టుల పనితీరుపైనా విచారణ చేయిస్తానని ప్రకటించినట్టు తెలిసింది.

**ఖజానా సొమ్మంతా పొంగులేటికే!..** మిషన్ భగీరథ పథకం నిర్వహణ కోసం మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి దాదాపు రూ. 900 కోట్లు చెల్లింపులు చేస్తున్నారని, రాష్ట్ర ఖజానాలో ఉన్న సొమ్మంతా ఆయన కంపెనీకి, ఆయన సూచించిన వ్యక్తులకే వెళ్లిపోతున్నదని భట్టివిక్రమార్క తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్టు తెలిసింది. రాఘవ కంపెనీకి అప్పజెప్పిన కాంట్రాక్టు పనులు ఏవీ మొదలు కాలేదని, అయినప్పటికీ మొబిలైజేషన్, అడ్వాన్సుల పేరుతో వందల కోట్ల రూపాయలు అప్పనంగా అప్పగిస్తున్నారని, ఇది ఎంతమాత్రమూ సబబు కాదని ఘాటుగా అన్నట్టు సమాచారం. భట్టి వ్యాఖ్యలకు మద్దతుగా మరో మంత్రి వివేక్ మాట్లాడుతూ రాఘవ క ంపెనీకి ఇప్పటివరకు చెల్లించిన బిల్లులపై విచారణ జరపాలని డిమాండ్ చేసినట్టు తెలిసింది. దీంతో సమావేశం మరింత వేడెక్కింది. సమావేశంలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కడంతో చల్లార్చేందుకు టీ బ్రేక్ ఇచ్చినట్టు సమాచారం.


In the Court of the Hon'ble
5th Additional Civil Judge
(Junior Division)
At Vijayawada
O.S. No. 1850/2023
Union Bank of India
(E-Andhra Bank)
Rep. by its Chief Manager
Krishna Lanka Branch
Vijayawada ... Plaintiff
And
Patnala Rajasekhar
... Defendant
SUBSTITUTE SERVICE OF SUMMONS
Defendant :-
Patnala Rajasekhar
S/o. Appa Rao
C/o. Patnala's Professional Salon
Near Medplus, ITI Road
New No.5 Bus Route
Vijayawada.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై దావా సమన్లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు దావా సంగతులు తెలియచేయవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించి యున్నారు. కావున ది. 27-10-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు శ్రీ పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియచేయడమైనది.
వాయిదా తేది : 27-10-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
L.V.V.N. Bhanu Priya
S.V. Subba Rao
Advocates
Moghalrajpuram
Vijayawada - 10
17-10-2025


**ఆత్మనూన్యత ను భావాన్ని విడనాడండి..**
**-జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**
- 2లో

## ప్రధాని మోడీ పర్యటన విజయవంతం పై మంత్రులను అధికారులను అభినందించిన సీఎం



**అమరావతి,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటన విజయవంతం కావడంపై మంత్రులు, వివిధ శాఖల అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రధాని ఏపీలో నాలుగోసారి జరిపిన పర్యటనలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారని... వీటిల్లో కర్నూలులో నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని సీఎం అన్నారు. ఈ సభ మంచి మెసేజ్ ఇచ్చిందని సీఎం అన్నారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేశారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని సైతం పర్యటనను ఎంతో ఆస్వాదించారని సీఎం తెలిపారు. శ్రీశైలం మల్లన్న ఆలయం దర్శనంపై ప్రధాని ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారని సీఎం వివరించారు. ప్రధాని మోదీ సైతం సూపర్ జీఎస్టీ కార్యక్రమాలను అభినందించారని సీఎం చెప్పారు. జీఎస్టీ నెల రోజుల పాటు చేసిన కార్యక్రమాలపై సమగ్రంగా ఒక పుస్తకాన్ని ప్రచురించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## నెదర్లాండ్స్ సదస్సుకు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వి సి చంద్రశేఖర్



**విజయవాడ/జి.కొండూరు,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ఈనెల 20 నుంచి 22 వరకూ నెదర్లాండ్స్‌లోని రొటెర్డామ్‌లో జరగనున్న ప్రపంచస్థాయి ఆరోగ్య సదస్సుకు ఆంధ్రప్రదేశ్ నుంచి విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ హాజరుకానున్నారు.'ది ఇంటర్నేషల్ లైజాన్ కమిటీ రెసిస్టుటేషన్ (ఐఎల్‌సిఒఆర్)' ఈమేరకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానం అందింది. తాను సదస్సుకు వెళ్లటానికి ఏర్పాట్లు చేసుకుంటున్నానని విసి పి.చంద్రశేఖర్ ప్రకటన లో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు-పరిష్కార మార్గాలు-వైద్యరంగంలో వస్తున్న ఎఐ, ఎంఎల్, క్లౌడ్ కంప్యూటింగ్ టెక్నాలజీ తదితర అంశాలపై చర్చలు ఉంటాయని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా వైద్యరంగంలో అమలవుతున్న పురోగతి అంశాలపై కూడా కూలంకుషంగా చర్చలు ఉంటాయని పేర్కొన్నారు. ఆధునిక టెక్నాలజీని మెడికల్‌రంగంలోఉపయోగించుకునే విషయాలపై కూడా లోతైన చర్చలు జరుగుతాయని వెల్లడించారు.

# పీఎం మోడీకి ఏపీ అంటే అమిత ప్రేమ

- అందుకే 16 నెలల్లో 5 సార్లు రాష్ట్రంలో పర్యటన
- రూ.లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- వికసిత భారత్‌లో ఏపీని కీలకంగా మార్చాలన్నదే పీఎం ఆశయం
- ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది
- పీఎంకి ధన్యవాదాలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**కర్నూల్,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమన్నా, ప్రజలన్నా అమితమైన ప్రేమ ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కర్నూలులో జరిగిన పర్యటన సందర్భంగా ప్రధాని ఈ విషయాన్ని మరోమారు చాటిచెప్పారని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ కర్నూలు పర్యటన విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఏపీ అభివృద్ధి పథంలో భాగమైనందుకు ప్రధాని మోదీకి సత్య కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోని మిగిలిన రాష్ట్రాలన్నిటికంటే కూడా ప్రధాని మోదీ హృదయంలో ఏపీకి ప్రత్యేక స్థానముందన్నారు. మోదీ మూడో పర్యాయం ప్రధాని మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒక్క ఏపీలో మాత్రమే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి 5 సార్లు పర్యటించారని, మరే ఇతర రాష్ట్రంలోనూ ఆయన ఇన్ని సార్లు పర్యటించలేదని తెలిపారు. తాను ప్రధాని కార్యాలయంలో ఈ విషయం గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నానని చెప్పారు.

**ప్రతి పర్యటనకు ఓ విశేషం..** మోదీ మూడో పర్యాయం ప్రధాని అయ్యాక 2024 జూన్ 12న తొలిసారిగా ఏపీలో కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవానికి వచ్చారని, రెండోసారి ఈ ఏడాది జనవరి 8వ తేదీ విశాఖపట్నం నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రూ.2.10లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. మే నెల 1, 2వ తేదీల్లో అమరావతిలో పర్యటించి రూ.58 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారన్నారు. తదుపరి నాలుగో పర్యాయం జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. లక్షలాది మందితో ఒకేసారి 3 లక్షల మందితో



యోగాసనాలు వేయడం ద్వారా ఏపీ గిన్నెస్ రికార్డు నమోదు చేసిన ఈ కార్యక్రమంలో మోదీ స్వయంగా పాల్గొనడ%శ%తో ప్రపంచం మొత్తం ఏపీవైపు చూసేలా చేశారన్నారు. ఇప్పుడు ఐదో సారి కర్నూలులో పర్యటించి రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారని తెలిపారు.

**ఏపీనే కీలకం..** 2047 వికసిత భారత్ లో ఆంధ్రప్రదేశ్‌ను కీలకంగా మార్చాలన్నదే ప్రధాని మోదీ ఆశయమన్నారు. మోదీ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. మోదీ సహకారంతో దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఏపీ అవతరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

# ఆత్మనూన్యత ను భావాన్ని విడనాడండి..

● ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి ● ప్రతిబంధకాలను అధిగమించినప్పుడే ఆశించిన స్థాయికి ఎదుగుతాం.. ● ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉన్నత శిఖరానికి చేరండి.. ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.





**విజయవాడ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడి, జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రతిబంధకాలను అధిగమించి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉత్తమ విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పరిశీలించేందుకు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గుణదల గంగిరెద్దుల దిబ్బలో గల సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థినీ, విద్యార్థులతో కలసి అల్పాహారం చేశారు. తొలిత జిల్లా కలెక్టర్ గంగిరెద్దుల దిబ్బలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. 128 మంది ఇంటర్, పీజి విద్యార్థులకు గాను 114 మంది విద్యార్థులు హాజరయ్యారు. మెను ప్రకారం పెసరపప్పుపొంగలి, పుట్నాల చెట్నీ, కోడిగుడ్డు, మిల్లెట్ చిక్కీ, విద్యార్థులకు అందించే తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో వసతి పొంది విద్యనభ్యశించే విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడాలన్నారు. పేద విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి అధునాతన మౌలిక వసతులు. పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చిన్నతనంలో తాను కూడా హాస్టల్‌లో ఉంటూ విద్యను అభ్యశించి ఈ స్థాయికి ఎదిగిన వాడినేనన్నారు.. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఎదురయ్యే ప్రతిబంధకాలను అధిగమించాలని అప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామన్నారు. ఎంతో మంది మహానుభావాలు వసతి గృహాలలో ఉండి చదువుకుని అత్యంత ప్రతిభావంతులయ్యారని వారిని ఆదర్శంగా తీసుకుని కష్టాన్ని ఇష్టంగా చేసుకుని శ్రమించాలని సూచించారు. విద్యార్థులకు స్టార్టప్, స్కిల్ డవలప్‌మెంట్ గురించి వివరించి వినూత్నంగా ఆలోచించేలా చర్యలు తీసుకోవాలని, ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ హబ్‌ను విద్యార్థులకు సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ సంక్షేమ అధికారి విద్యార్థుల భవిష్యత్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యంతులను చేసి పట్టుదలతో మంచి విద్యను అభ్యశించేందుకు కృషి చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారానికి ఒక రోజు హాస్టల్స్‌ను సందర్శించి నిర్వహణలో లోపాలను గుర్తిస్తే సరిచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కాచి చలార్చిన నీటిని వినియోగించాలన్నారు. హస్టల్స్‌కు సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్లను వాటర్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుధ్యానికి అత్యంత ప్రాదాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యశించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహాంలో లివింగ్ రూమ్, డైనింగ్ కిచెన్ షెడ్ నిర్వహణకు సరిపోవడం లేదని, సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్ కంపౌండ్ వాల్ పై ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు చేపట్టేలా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సంక్షేమ వసతి గృహ తనిఖీలలో వెనకబడిన తరగతుల వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ. విజయదుర్గ, సిబ్బంది ఎం. రాజశేఖర్, రెహమాన్, పి. రాజశేఖర్, సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ.వనజా రమణి, సిబ్బంది ఎం.సమాదానం, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## మీడియాపై దాడికి వ్యతిరేకంగా జర్నలిస్టుల ధర్నా..



**కాకినాడ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** సాక్షి ప్రధాన కార్యాలయం హైదరాబాదులోనూ నెల్లూరులోనూ జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ కాకినాడ నగర జర్నలిస్టులు శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు సీనియర్ జర్నలిస్టులు శివన్నారాయణ రెడ్డి, ధురాన్ని, మంగ శివరామకృష్ణ, సాక్షి ఎల్ ఎస్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఎరులే పారుతోందని సాక్షిలో వచ్చిన వార్త పట్ల ప్రభుత్వం ఆగ్రహంతో ఇటువంటి దాడులు చేయిస్తుందని వారు దుయ్యబట్టారు ఇటువంటి వార్తలు వచ్చినప్పుడు ప్రభుత్వం తమ నిజాయితీని కాపాడుకునే విధంగా ప్రయత్నాలు చేయాల తప్ప ఇటువంటి దాడుల వల్ల ప్రజలలో కూటమి ప్రభుత్వం మరింత చులకన అయిపోతుందని వారు తెలిపారు. భారత రాజ్యాంగంలో నాలుగవ స్తంభమైన మీడియాను అన్ని రంగాల వారు గౌరవించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కులు కాపాడాలని ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో నగర జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారం చేసిన శ్రీ పైడమ్మ అమ్మవారి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డ్



**పెడన,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు పెడన పట్టణ గ్రామ దేవత అయిన శ్రీ పైడమ్మ అమ్మవారి దేవస్థాన నూతన కమిటీని నియమించగా వారు శుక్రవారం నాడు ప్రమాణస్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణు గోపాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ గా దాసు వాయునందరావు తో పాటు సభ్యులుగా బొల్లా ఎల్లారమ్మా బొడ్డు ఆనందరరావు కోమట్ల సాంబశివరావు చంద్రు వడ్డీకాసులు మామిడి సునీత ప్రత్తిపాటి జయకృష్ణ మల్లంపల్లి శ్రీనివాసరావు కోరుమిల్లి ఝాన్సీ, సేనాపతి దుర్గ భవాని దాసు శ్యామ్లు మొత్తం 11 మంది సభ్యులతో ట్రస్ట్ బోర్డు నియామకం వైభవంగా జరిగింది. నియమితులైన ఛైర్మన్ కమిటీ సభ్యులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఆలయ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో గోవాడ వెంకట కృష్ణారావు నూతన కమిటీతో దేవాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా దేవస్థానం ఛైర్మన్ సభ్యులు మాట్లాడుతూ..ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. ఆలయ సమగ్ర అభివృద్ధికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

## శ్రీ వేనూతల కాటమరాజు, గంగాభవాని స్వామి వార్ల భక్తులకు బస్సు సౌకర్యం పునరుద్ధరణ



**మార్కాపురం,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** మార్కాపురం నుండి శ్రీ వేనూతల కాటమరాజు గంగాభవాని స్వామివార్ల దేవస్థానం, (గుండంచర్ల గ్రామం) నకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ బస్సులను ప్రతి ఆదివారం ప్రతి రెండు గంటలకు ఏర్పాటు చేసినారు. కావున భక్తులందరూ దేవస్థానమునకు బస్సులలో వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా ఆలయ కమిటీ ఛైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి.ఎల్. పి. యాదవ్ మరియు దేవస్థాన కమిటీ ఒక ప్రకటన లో తెలిపారు.

## నిబంధనలకు అనుగుణంగా బాణా సంచాలు అమ్మాలి

–మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా బాణా సంచా వ్యాపారాలు నిర్వహించాలని మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తెలిపారు. బాణాసంచా అమ్మకాల ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ మరియు అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్ర చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ (ఎఫ్‌డిసి) మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైన కె.ఎస్.విశ్వనాథన్ ను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తున్న ఎఫ్‌డిసి మేనేజర్లు ఎం.శ్రీనివాస నాయక్ చల్ల శ్రీనివాసులు సిబ్బంది బి. ప్రదీప్ కుమార్ ఎం. కోటేశ్వరరావు తదితరులు

–అమరావతి,అక్టోబరు 17 (వార్తాప్రభ) :

## మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

–రూ.27 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**రామచంద్రపురం,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనలకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, డిఈ శ్రీకాంత్, కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక 4, 28 వార్డుల్లో రూ. 27 లక్షల రూపాయలతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు అధికారులతో కలిసి అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక 4 వార్డులో అసంపూర్తిగా ఉన్న డ్రైన్ నిర్మాణం కోసం రూ. 20 లక్షలు, 28వ వార్డులోని శ్యామల సూపర్ మార్కెట్ దగ్గర రూ.7 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు, గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నిధులు మంజూరుకు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ సమపాళ్లలో చేపట్టారని ప్రస్తుతించారు. గడచిన 15 నెలల కాలంలో నియోజవర్గ పరిధిలో సుమారు రూ.140 కోట్లుతో అభివృద్ధికి చేయడం ఒక చరిత్రగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో 4, 28 డివిజన్ కౌన్సిలర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, దాసు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునః ప్రారంభించండి

–ఇంటర్ కమీషనర్ కి విజ్ఞప్తి చేసిన పలు సంఘ నాయకులు



**విజయవాడ, అక్టోబరు 17 (వార్తాప్రభ) :** కాంట్రాక్టు లెక్చరర్స్ క్రమబద్దీకరణ పునః ప్రారంభించాలని పలు సంఘాల నాయకులు శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ ని తాడేపల్లిలో వారి కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో ఆగిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ కమబద్దీకరణ ప్రక్రియ పునః ప్రారంభించి న్యాయం చేయాలని కోరారు.మే నెలకి సంబంధించిన 2024 మరియు 2025 వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు.రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా పదవీ విరమణ వయసు 62 కి పెంచాలన్నారు.రెగ్యులరైజేషన్ కోసం చేసిన యాక్ట్ 30 సమయం త్వరలోనే ముగుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ ,,ఏడాదిన్నర కాలం గడిచినా ఇప్పటివరకు తమని పట్టించుకోలేదని వాపోయారు.ప్రభుత్వం తాత్సారం చేయడం మూలాన రకరకాల వదంతులు వ్యాపిస్తున్నాయన్నారు.ఇప్పటికయినా స్పందించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు లెక్చరర్స్ సంఘ నాయకులు వై.జాన్ బాబు,మాణిక్యం గొర్ల,బి.జె గాంధీ,దీపా,మన్సూర్ అలీ,రౌతు గోపి,రమేష్ బాబు,విజయభేరి,బి ఎస్ ఆర్ శర్మ,గుమ్మడి రమణ,ఉండ్రు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**మైలవరం,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 24 వ తేదీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ల రవి శుక్రవారం తెలిపారు.ఈ నెల 17వ తేదీన మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గొల్లపూడిలోని తన పార్టీ కార్యాలయంలో జాబ్ మేళ పోస్టర్ ఆవిష్కరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిర్వహిస్తున్న జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.లకి రెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జెకెసి, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్డిఏ, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ జాబ్ మేళలో శివుణిక్ టెక్, విక్టర్ ఇండియన్ టెక్నికల్ సపోర్ట్, కాంసెంట్రిక్, హెట్రో లాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి ప్రముఖ కంపెనీలు వారు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సులోపు వారు అర్హులని, ఎంపికైన వారికి నెలకు సుమారు రూ.12 నుంచి రూ.35 వేల వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాల కల్పించబడతాయని తెలిపారు. అక్టోబర్ 24న నిర్వహించబోయే ఈ జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయనున్నారని పేర్కొన్నారు ఆసక్తి,అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://tinyurl.com/jobmela-naipunyam రిజిస్ట్రేషన్ లింకు నందు తమ పూర్తి వివరాలతో తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ అయిన సదరు జాబ్ మేళాకు రెస్యూమ్ తో పాటు ఆధార్, సర్టిఫికెట్ నకళ్ళతో హాజరు కావాలని తెలియజేశారు.మరిన్ని వివరాలకు 9966090377, 9959108829, 9502757755, 8008742842 నంబర్లను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఏపీ ఎస్ఎస్ డిసి (APSSDC) కోఆర్డినేటర్ అశోక్, మోహన్ , తదితరులు పాల్గొనున్నారు.

## వి కే ఆర్ కళాశాల కి సైన్స్ పుస్తకాలు వితరణ



**గన్నవరం,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** గత 55 ఏళ్లు గా గన్నవరం ప్రాంత ప్రజలకు విద్యా బుద్ధులు నేర్పిన శ్రీ వేములపల్లి కోదండరామయ్య కళాశాల కి 101 సంవత్సరాల నిత్య కృషివరులు మూల్పూరు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులలి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కాలేజీ ఓల్డ్ స్టూడెంట్లు గ్రామ మాజీ సర్పంచ్ మూల్పూరు సతిసక్కుబాయి , పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు మూల్పూరు సాంబశివరావు మూల్పూరు గాంధీ, మూల్పూరు మాధవన్ లు ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ఈ కళాశాల విద్యార్థులు కూడా జేఈఈ మెయిన్స్ ఐఐటి అడ్వాన్స్ మెడికల్ నీట్ , బిట్స్ వంటి దేశస్థాయి పరీక్షలు మరియు డీమ్డ్ యూనివర్సిటీ లు ఐనా వి ఐ టి, ఎస్ఆర్ఎం, అమృత, కే ఎల్ యు, మణిపాల్, ఎంసెట్ వంటి పరీక్షలలో కూడా ఇంకా మంచి ఉత్తమ ఫలితాలు సాధించాలి అని ఆశిస్తూ మ్యాథ్స్ , ఫిజిక్స్ , కెమిస్ట్రీ కి సంబంధించిన వివిధ రకాల పుస్తకాలు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కి అందచేయ్యటం జరిగినది

## ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించిన వైసిపి నేత రమణారావు



**అమలాపురం,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలు కి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గుడ్ సీడ్ ఫౌండేషన్, మిరాకిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సమకూర్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి కు చెందిన ఎలిపే మోహన్ రావు భార్య ఎలిపే మంగదేవి కి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అవసరం ఏర్పడింది.ఆర్థిక స్థోమత అంతంతమాత్రంగా ఉన్న మంగాదేవి సమస్యను పలువురు రమణారావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రమణారావు శుక్రవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ టీమ్ సభ్యుల ద్వారా మంగాదేవి కి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఆమే భర్త మోహన్ రావు కు అందజేశారు. ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను సమకూర్చిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు కు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్, పందిరి సుబ్బరాజు, నేరేడుమల్లి శ్రీను, ముత్తాబత్తుల గణేష్ ,విప్పర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల వెంకన్న అన్నప్రసాదానికి మూడు టన్నుల కూరగాయలు వితరణ



**విస్సన్నపేట,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కాకతీయ కళ్యాణ మండపం ప్రాంగణం నుండి ద్వారకాతిరుమల (చిన్న తిరుపతి) వెంకన్న అన్నప్రసాదానికి మూడు టన్నులు కూరగాయలు పంపినట్లు నిర్వాహకులు తెలియజేశారు. దాతల సహకారంతో ప్రతి నెల రెండు మూడు సార్లు పంపుతున్నామని శ్రీ శ్రీనివాస సిటీ కేబుల్ అధినేత కర్నాటి శ్రీనివాస చక్రవర్తి, తిరుపతిరావు తదితరులు తెలియజేశారు. మారెమండ గ్రామ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర బజరంగబలి మహావీర హనుమాన్ జెండాను శుభసూచికంగా ఊపి విజయవంతంగా ముందుకు వెళ్లేందుకు సూచికనిచ్చారు.

## యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా నక్కెళ్ళ కృష్ణ ప్రసాద్ యాదవ్

● యాదవ సంఘ జిల్లా నేతల సమక్షంలో బాధ్యతల స్వీకరించిన నూతన కమిటీ



**తాడేపల్లి గూడెం,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** తాడేపల్లిగూడెం యాదవ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. తాడేపల్లిగూడెం యాదవ సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నక్కెళ్ల కృష్ణ ప్రసాద్ (తాతాజీ) తోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు చిదరబోయిన శ్రీనివాసరావు, ఉక్కుసూరి గోపాలకృష్ణ, గొర్ల రామారావు,బొట్టా అజయ్,దిమ్మిటి సాయి,పొట్టేలు పెంటయ్య, తూర్పు గోదావరి జిల్లా యాదవ సంఘం నాయకులు పాయల హనుమంతరావు తదితరులు హాజరై నూతన అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన నక్కెళ్ల తాతాజీ ని అభినందించారు. ఇతర కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎడిటోరియల్

## కల్తీ లిక్కర్ ముంచేస్తోంది... మాట్లాడొద్దు !

ఏపీలో కూటమి ప్రభుత్వం ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి ఈ విధంగా రెండింటినీ పోటాపోటీగా చూసి మరీ అమలు చేస్తోంది. ఇందుకోసం లక్షలలో ఖర్చు చేస్తోంది. అసలే ఏపీ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. విభజన వారసత్వంగా వచ్చిన ఎన్నో సమస్యలు ఉన్నాయి. అయినా పంటి బిగువున ఓర్చుకుంటూ కూటమి ప్రభుత్వం ఏపీలో జోరుగా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అయితే ఇంత చేస్తున్నా పాజిటివిటీ రావలసిన దాని కంటే తక్కువగానే వస్తోంది అన్నది కూటమి పెద్దల ఆవేదనగా ఉంది. : ఏపీలో చాలా కాలం తరువాత ఏకంగా 17 వేల టీచర్ పోస్టులను ఒకేసారి భర్తీ చేశారు. దీని కోసం సభ కూడా నిర్వహించి నియామక పత్రాలు అందించారు. సారిగ్గా అదే సమయంలో అసెంబ్లీలో బాలయ్య చేసిన వ్యాఖ్యల మీద టోటల్ మీడియా ఫోకస్ వెళ్ళిపోయింది. దాంతో మెగా డీఎస్సీకి రావాల్సిన పబ్లిసిటీ రాలేదన్న వేదన ఉంది. అదే విధంగా ప్రభుత్వం ఉచిత బస్సు పథకం అమలు చేస్తోంది. ఆటో డ్రైవర్లకు వారి ఖాతాలో పదిహేను వేల రూపాయలను ఇటీవలనే వేశారు. అలాగే ప్రతీ నెలా పెన్షన్లు పెద్ద ఎత్తున ఇస్తున్నారు ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. అమరావతి ప్రగతి గతి : అదే విధంగా అమరావతి రాజధాని ప్రగతి గతి కూడా జోరుగా సాగుతోంది. ఈ మధ్యనే అద్భుతంగా సీఆర్డీఏ భవనాలు రెడీ అయి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం జరుపుకున్నాయి. వచ్చే ఏడాది మరి కొన్ని ప్రారంభం అవుతున్నాయి. ఇక దశల వారీగా అమరావతి రాజధాని అభివృద్ధి సాధిస్తోంది. అదే విధంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలవరం ప్రాజెక్ట్ కూడా పరుగులు తీసేలా ప్రగతి సాధిస్తోంది. అయితే వీటి మీద పెద్దగా ప్రచారం కానీ చర్చలు కానీ లేకుండా పోతున్నాయని టీడీపీ కూటమి పెద్దలు ఆందోళన పడుతున్నారు. : అమెరికా నుంచి బయట దేశాలలో ఎక్కడా పెట్టని విధంగా అతి పెద్ద పెట్టుబడి దేశంలో పెట్టింది గూగుల్. అంతే కాదు దానిని ఏపీని తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది అయితే దాని మీద కూడా చర్చ సాగకుండా కల్తీ లిక్కర్ మీద డిబేట్లు పెడుతున్నారు. అందులో టీడీపీ నేతలు పాల్గొంటూ దాని మీదనే సవాళ్ళు చేస్తున్నారు. ఇక మీడియా సమావేశం పెట్టి మరీ మరి కొందరు ఈ ఇష్యూ మీద అతి ఉత్సాహం చూపిస్తున్నారు. దాంతో ఎంతో కష్టపడి సాధించిన గూగుల్ డేటా సెంటర్ మీద అనుకున్న విధంగా ప్రచారం చేసుకోలేకపోతున్నామని టీడీపీ పెద్దలు మధనపడుతున్నారుట. % అందుకే ఇక మీదట కల్తీ మద్యం మీద చర్చలు కానీ మీడియా మీటింగులు కానీ వద్దని ఒక దిశా నిర్దేశంతో కూడిన ఆదేశం అయితే పార్టీ నేతలు వెళ్ళింది అని అంటున్నారు. మీడియా ముందుకు వచ్చే నేతలు ఏపీలో జరిగే అభివృద్ధిని సంక్షేమాన్ని పదే పదే చెప్పాలని కూడా సూచనలు వెళ్ళాయట. చేసుకున్న అభివృద్ధిని చెప్పుకోకుండా ఈ చర్చలతో వచ్చే లాభమేంటి అన్నదే కూటమి పెద్దలకు పట్టుకుంది అని అంటున్నారు. అంతే కాదు వారు అరెస్ట్ ఖాయమని వీరిని అరెస్ట్ చేస్తామని చెబుతూ సవాల్ చేయడం వల్ల జనంలో అవే ఎక్కువగా పోతున్నాయని ఫలితంగా దీని వల్ల నెగిటివిటీ పెరుగుతుంది తప్ప ప్రయోజనం ఉండదని భావిస్తున్నారుట. చట్టం తన పని తాను చేసుకుని పోతుంది కాబట్టి పార్టీలోని పెద్దలు కీలక నేతలు ప్రభుత్వం చేసిన మంచి పనుల మీదనే ఫోకస్ పెడుతూ జనంలోకి వెళ్ళాలని డైరెక్షన్స్ వెళ్ళాయని అంటున్నారు.

## మెడికల్ కళాశాలల బీజం నాటింది వై ఎస్ జగన్మోహన్ రెడ్డి

- కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదు
- వైసీపీ నాయకులు హెచ్చరిక



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 54వ డివిజన్ లో శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వైసీపీ మైనార్టీ నాయకులు షేక్ హసేన్ భాష(భాషి). ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజిల నిర్మాణానికి బీజం నాటింది వైసీపీ పాలనలో వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఐతే ...నేడు అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదని వైసీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బి వి రమేష్ రాజు.ఎస్ డి అతిక్..వాసా బాబు.యూనుస్.పైడి శీను.సల్మా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటకు మద్దతు ధర పోస్టర్ ఆవిష్కరణ

**కామారెడ్డి,అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమీకృ త జిల్లా కార్యాలయాల సముదాయం, క్యాంప్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పౌరసరఫరాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన "వరి పంటకు మద్దతు ధర" పోస్టర్ ను ఆవిష్కరించారు.

## హిత వచనాలు



మనసులో ఇవ్వకు చోటు
పచ్చదనం కోరితే
మొక్కలను నాటు! నాటు!
ఆరోగ్యానికి ఉండదు
పరికిస్తే ఏ లోటు
చూపించు ఆదర్శము
మంచితనానికివ్వు చోటు
దృఢంగా ఉండాలోయ్!
మనసు మారుస్తుంది నోటు
అభాగ్యులకు, అనాథులకు
ఇవ్వవాలోయ్! తోడ్పాటు
వయసులో న వృద్ధులకు
చేయాలోయ్! ఏర్పాటు
ఆశ్రయమిచ్చిన వారిపై
చేయరాదు తిరుగుబాటు
మనకందని వాటిపై

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,సెల్:99664145

# జాతీయ సాంస్కృతిక ఉత్సవాల విజయవంతానికి మీ సలహాలివ్వండి!

### ప్రపంచ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి డా.జి.వి.పూర్ణచందును కలిసిన కలిమిశ్రీ



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మహా సంకల్పంతో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సహకారంతో మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ నిర్వహణలో నవంబరు 22, 23 తేదీలలో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగనున్న 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాలకు ఆహ్వానించడం కోసం విజయవాడలో ప్రపంచ రచయితల సంఘం కార్యదర్శి, శతాధిక గ్రంథకర్త డాక్టర్ జి.వి.పూర్ణచందుని ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ కలిశారు. విజయవాడలో సాహిత్యం, సంస్కృతి, కళలు మరింతగా పరిఢవిల్లజేసేందుకు తలపెట్టిన రెండు రోజుల సాంస్కృతిక మహాయజ్ఞంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అలాగే ఈ ఉత్సవాల్లో వెలువరించబోతున్న ప్రత్యేక సంచికకు బెజవాడను గురించిన సమాచారంతో వ్యాసం రాయాలని, ప్రపంచ రచయితల మహాసభలు నిర్వహించిన అనుభవంతో మాకు సలహాలివ్వాలని పూర్ణచందుని కోరారు. నాలుగు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ ఉత్సవాలకు రావడానికి పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని కలిమిశ్రీ తెలిపారు. అందుకు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసిన డాక్టర్ పూర్ణచందు ఈ సాంస్కృతిక మహోత్సవాలను విజయవంతం చేయడంలో నా వంతు సహకారాన్ని అందిస్తానని, అలాగే ప్రత్యేక సంచికకు ఇంతకు ముందు ఎవరూ రాయనటువంటి అరుదైన సమాచారంతో మంచి వ్యాసం రాసి పంపుతానని ధైర్యాన్నిచ్చారు. ఈ కలయికలో సీనియర్ జర్నలిస్ట్ శ్రీమతి డి.స్వాతి, ఉత్సవాల కమిటీ బాధ్యులు చొప్పా రాఘవేంద్రశేఖర్, పి.చిదంబరం, వై.డి.ఆనంద్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓసీ అందజేత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓసీ ను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు. 38 వ డివిజన్ కు చెందిన అండిమాని శంకర్ నాగ్ (46) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో 38 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సురభి బాలు ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కొరకు దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 5 లక్షల ఎల్ ఓసీ ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,38 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు సురభి బాలు తో కలిసి అందజేశారు. త్వరితగతిన ఎల్ ఓసీ ను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కూటమి నేతలు సరిపల్లి రాధ కృష్ణ, అబ్దుల్ తారిక్ , బీ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్ రే సాహిత్య పత్రిక సంపాదకులు, ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు, ప్రముఖ కవి కొల్లూరి ఇక లేరు

### సాహిత్యాభిమానులు,బంధు మిత్రులు కన్నీటి వీడ్కోలు మధ్య సాగిన కొల్లురు అంతిమయాత్ర



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎక్స్ రే సాహిత్య పత్రిక సంపాదకులు కొల్లురు సూర్యనారాయణ మూర్తి (66)తన కలానికి, ఈ కాలానికి విరామం ప్రకటించిన గురువారం అంతిమ శ్వాస విడిచారు. గురువారం సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు గుండెపోటుతో మరణించారు. అమలాపురంలో పుట్టి పెరిగిన ఆయన ఎక్రే పత్రిక ను, తెలుగు సాహిత్యరంగంలో ప్రతిష్టాత్మకమైన ఎక్రే అవార్డులు కూడా గత 44 సంవత్సరాలుగా నిర్వహిస్తు కవులను ప్రోత్సహిస్తున్నారు. ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ స్థాపించి గత 27 సంవత్సరాలుగా అనేక సాహిత్య, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆనాటి మినీ కవితా ఉద్యమంలో మినీ కవిత్వం ప్రచారం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు. కవిత్వం కూడా రాశారు. విజయ బాపినీడు సంపాదకత్వంలోని చిరంజీవి మాసపత్రికలో ఉపసంపాదకులుగా కొంతకాలం పనిచేశారు. అంజలి వారపత్రిక కొంతకాలం నిర్వహించారు. విజయవాడ వచ్చి స్థిరపడ్డారు. ఎక్స్ రే కొల్లూరిగా పేరుగాంచిన ఆయన అసలు పేరు కొల్లూరి సూర్యనారాయణమూర్తి. తెలుగుదేశం ప్రభుత్వ కాలంలోని 'జన్మభూమి' కవి సమ్మేళనం, 24 గంటలు కవి సమ్మేళనం నిర్వహించి రికార్డ్ సృష్టించారు. నెలనెలా వెన్నెల పేరుతో కొన్ని సంవత్సరాలుగా కవిత పాఠశాలను నిర్వహిస్తూ సాహిత్య చరిత్రలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ రచయిత సంఘం, ఎక్స్ రే సాహిత్య కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నది.

**మరణానంతరమూ మహోపకారం** ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు, ప్రముఖ కవి, సంపాదకులు కొల్లూరి మరణానంతరము తన దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం కృష్ణాజిల్లా, చిన అవుటుపల్లి లోని పిన్నమనేని వైద్య కళాశాలకు దానం చేయటం ద్వారా మరణానంతరం మహోపకారం చేసారు. అనారోగ్య కారణాలతో మరణించిన ప్రముఖ సాహితీవేత్త కొల్లూరి భౌతిక కాయాన్ని అరండల్ పేట లోని ఆయన స్వగృహం వద్ద ఆత్మీయుల సందర్శనార్థం ఉంచారు. పలువురు కవులు, రచయితలు, ముద్రాపకులు, లయన్స్, వాకర్స్, సాహితీ సంస్థల ప్రతినిధులు అనేకమంది నివాళులు అర్పించారు. శుక్రవారం సాయంత్రం అంతిమయాత్ర జరిగింది. అనంతరం పిన్నమనేని వైద్య కళాశాల సిబ్బంది కి కొల్లూరి పార్థివ దేహాన్ని అందించారు. ఈ రోజు కొల్లూరి పార్థివ దేహానికి నివాళి అర్పించిన ప్రముఖులు సింగంపల్లి అశోక్ కుమార్ సామల రమేష్ బాబు మందరపు హైమావతి గుత్తికొండ సుబ్బారావు డాక్టర్ జీవీ పూర్ణచంద్ కళాసాగర్ సింహాద్రి వాణి ,మల్లెతీగ మాసపత్రిక సంపాదకులుకలిమి శ్రీ ,సీనియర్ జర్నలిస్టు, రచయిత యేమి నేని వెంకట రమణ, సీనియర్ రచయిత, కవి ఘంట విజయ్ కుమార్, పరుచూరి అజయ్ కుమార్, వెలగా శ్రీనివాస్ వైష్ణవి, శ్రీ తుండేపు హనుమంతరావు,గుమ్మా సాంబశివరావు, వెన్నా వల్లభరావు,అరసవిల్లి కృష్ణ, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీలక్ష్మయ్య ,మనోహర్ నాయుడు, పల్లవి నారాయణ ,వల్లూరి శివప్రసాద్ జంధ్యాల శంకర్ ,దివి కుమార్, ఇండ్ల రామ సుబ్బారెడ్డి, బండ్ల మాధవరావు, శ్రీ కంఠస్ఫూర్తి ,మోతుకూరు వెంకటేశ్వరరావు ,ఎంఆర్ఎస్ ప్రకాష్, అమూల్య,సిరిపురపు అన్నపూర్ణ,వివిపిఎస్ ఆంజనేయులు,శ్రీ శ్రీ విశ్వేశ్వరరావు,డివీ ఎల్ నరేంద్ర ,పీవీఎల్ఎన్ రాజు ఎన్ వి సాంబశివరావు ,ఉయ్యూరు జగదీశ్వరరావు, డాక్టర్ ఎక్కటి సుధాకర్ బాబు,కే ఆంజనేయ కుమార్, నవసాహితీ రవి, సిహెచ్ శ్రీ రామచంద్రమూర్తి, అడ్వకేట్ రావి కృష్ణారావు, తదితరులు ఎక్స్ రే కొల్లురు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తాం

### ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అట్టహాసంగా దుర్గగుడి పాలకమండలి సభ్యురాలి పద్మావతి ఠాకూర్ ప్రమాణ స్వీకారం



**విజయవాడ అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీలో కష్టపడిన వారికి కచ్చితంగా పదవులు లభిస్తాయని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయం ఆర్టిసి వర్క్ షాప్ రోడ్ నుండి ర్యాలీగా దుర్గగుడి పాలకమండలి సభ్యురాలు పద్మావతి ఠాకూర్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా కనక దుర్గమ్మ గుడికి బయలుదేరారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, దుర్గగుడి ఈవో శీనా నాయక్, చైర్మన్ బొర్రా గాంధీ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ ముందుగా జనసేన పార్టీ నుండి ముగ్గురిని దుర్గ గుడి పాలకమండల్ సభ్యులుగా ఎంపిక చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి మరియు కుటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా నుండి నందిగామ జనసేన పార్టీ ఇంచార్జ్ తంబళ్లపల్లి రమాదేవికి, ఉమ్మడి కృష్ణాజిల్లా సోషల్ జస్టిస్ అధ్యక్షులు అజయ్ వర్మ ఠాకూర్ భార్య పద్మావతి ఠాకూర్ కి అవకాశం, తెనాలి నియోజకవర్గానికి చెందిన వెంకటరమణకి అవకాశం దక్కిందన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ ఘనంగా నిర్వహించిన ఆలయ ఈవో శీనా నాయక్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. దాతలు కూడా తరలివచ్చి అమ్మవారి ఆలయానికి సంబంధించి అన్ని అవసరతలు తెలుసుకొని ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరినీ గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత ఆలయ పాలక మండల్ సభ్యులపై, ఆలయ సిబ్బంది అధికారులపై ఉందన్నారు. పాలకమండలి సభ్యులు ఆలయానికి వచ్చే భక్తుల యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు కనుగొనంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది కూడా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ అమ్మిశెట్టి వాసు, మైలవరం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల గాంధీ, సెంట్రల్ నియోజకవర్గ ఇంచార్జ్ బొలిశెట్టి వంశీకృష్ణ, ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ మండలి రాజేష్, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమ ఎం ఎల్ ఎ సుజనా చౌదరి ఔదార్యం

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో 34 వ డివిజన్ లో క్యాన్సర్ వ్యాధి తో మృతి చెందిన సయ్యద్ ఇబ్రహీం( 55) కుటుంబానికి రూ 5000 వేలను ఆర్థిక సాయం అందించారు.కేదారేశ్వరపేటకు చెందిన సయ్యద్ ఇబ్రహీం కాయగూరలను అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు క్యాన్సర్ సోకి అనారోగ్యానికి గురై శుక్రవారం మృతి చెందారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని 34 వ డివిజన్ బీజేపీ, టీడీపీ, జనసేన అధ్యక్షులు ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని తమ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది కేదారేశ్వరపేటలోని వారి నివాసానికి వెళ్లి మృతుని భార్య ను పరామర్శించి నగదును అందించి భరోసా కల్పించారు. బాధితుడు చికిత్స పొందుతున్నపుడు కూడా ఎమ్మెల్యే సుజనా చౌదరి రూ 10 వేలను ఆర్థిక సాయం అందించారు.ఎమ్మెల్యే సుజనాకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రుద్రపాటి వెంకటేష్, జనసేన డివిజన్ అధ్యక్షుడు ఆకుల రవిశంకర్, టీడీపీ డివిజన్ అధ్యక్షుడు అడ్డూరి కొండలరావు , యంగ్ ప్రొఫెషనల్ కాకర్ల ప్రేమ్ దీప్, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ (బాబీ) సుజనా మిత్ర కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# బాధితుడికి ఎల్ఓసి అందజేత.

### ఎన్డీఏ కార్యాలయంలో అందజేసిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 56 వ డివిజన్, పాత రాజరాజేశ్వరి పేటకు చెందిన నూకల శ్రీను (39 ) కు రూ 5 లక్షల 92 వేల ఎల్ ఓసీ( లెటర్ ఆఫ్ క్రెడిట్) ను ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ ,ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. నూకల శ్రీను మెదడు లో కణితితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తనకి శస్త్ర చికిత్స చేయాలని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో నున్న కృష్ణ ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ ఓసీ కొరకు దరఖాస్తు చేశారు.మంజూరైన రూ 5 లక్షల 92 వేల ఎల్ ఓసీ ను ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్ ఓసీ ను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగస్వామ్యులు కావాలి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని సీతమ్మ వారి పాదాలు వద్దనున్న విఎంసి గ్రౌండ్ లో శనివారం నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో, కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కృష్ణ మిల్క్ యూనియన్ సిబ్బంది తో కలిసి శుక్రవారం పరిశీలించారు. మిల్క్ ప్రాజెక్ట్ నుంచి సీతమ్మ వారి పాదాల వరకు కృష్ణ మిల్క్ యూనియన్ సిబ్బంది, పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ చలసాని ఆంజనేయులు సైకిల్ ర్యాలీని నిర్వహించనున్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కోరారు..

# ఘనంగా జాతీయ బాలికల "దినోత్సవం



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 17( వార్త ప్రభ)** ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్టు పరిధిలోని పెనుగంచిప్రోలు గ్రామంలో జాతీయ బాలిక దినోత్సవం " బాలికగా నాతోనే మార్పు రండి ముందుకు అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిఆర్ జడ్పీ హైస్కూల్ నందు పిల్లలకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ రన్నింగ్ రేస్ మ్యూజికల్ చైర్స్ గేమ్స్ శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ గేమ్స్ లో గెలుపొందిన పిల్లలకు ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైసెస్ హెచ్ఎం జలజ మేడం చేతుల మీదుగా బహుమతి నోట్ బుక్స్ పెన్నులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కిషోర బాలికలు పాల్గొనడం జరిగింది.

# సాంకేతిక పరిజ్ఞానంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం** అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, రహదారులపై బ్లాక్ స్పాట్లకు తీసుకున్న చర్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులు, ప్రమాదాల నివారణకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని, ముఖ్యంగా జిల్లాలోని మచిలీపట్నం%-%విజయవాడ జాతీయ రహదారి నంబర్ 65, జాతీయ రహదారి 216లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రమాదాలకు నిలయమైన బ్లాక్ స్పాట్లను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని, అవసరమైన చోట్ల ప్రమాదసూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐ పవర్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎన్నిమార్లు చెప్పినా అమర్చకపోవడం పట్ల ఆయన జాతీయ రహదారుల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇది సరైనది కాదని హెచ్చరిస్తూ జాతీయ రహదారులపై జరిగే హిట్ అండ్ రన్ కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని గుర్తు చేశారు. మచిలీపట్నం నగరంలోని ప్రధాన రహదారులపై యూ టర్న్ తీసుకుని వచ్చే వాహనాలు, అదేవిధంగా ఆ వాహనాలకు ఎదురుగా వచ్చే ఇతర వాహనాలు పరస్పరం ఢీకొని ప్రమాదాలు జరక్కుండా ఉండేందుకు అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లకు బదులుగా ఎత్తు తక్కువగా ఉండే సిమెంట్ దిమ్మలు ఏర్పాటు చేయాలని, తద్వారా వాహనచోదకుడికి వచ్చే వాహనం కనిపించి ప్రమాదాలు జరక్కుండా ఉంటాయని అన్నారు. అదేవిధంగా జంక్షన్ల వద్ద పని చేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ను సూచించారు. వాహనం నడిపే సమయంలో డ్రైవర్ ఫోన్ మాట్లాడటం, స్టీరింగ్ సరిగా పట్టుకోకుండా నడపటం, మగతతో వాహనం నడిపినా అప్రమత్తం చేయగల ప్రత్యేక పరికరం పనితీరుపై గంగూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ సందర్భంగా డెమో ద్వారా వివరించారు. ఆయన విద్యార్థులను అభినందించి, అవసరానికి తగిన విధంగా మరింతగా అభివృద్ధి చేసి పరికరాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కళాశాల అధ్యాపకుడు డాక్టర్ సురేంద్రకు సూచించారు. వాహనాల్లో ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడి పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ప్రజా రవాణా అధికారికి సూచించారు. 2025 సెప్టెంబరు నెలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 63 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, వాటిలో 32 మరణాలు, 47 మంది గాయాలపాలయ్యారని, అత్యధికంగా జాతీయ రహదారులపై 20, రాష్ట్ర రహదారులు 5, ఇతర రహదారులపై 7 మరణాలు సంభవించినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. వీటిలో అత్యధికంగా ద్విచక్ర వాహనాలు వల్ల 12 మరణాలు, కార్లు, వ్యాన్లు, జీపులు వల్ల 10, లారీలు 5, ట్రాక్టర్లు వల్ల 3 మరణాలు సంభవించినట్లు తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పి వీవీ నాయుడు, జిల్లా రవాణా అధికారి ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాస్, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేశ్వరరావు, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కుమదిని సింగ్, డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకట్రావు, జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వర్లు, జాతీయ, రాష్ట్ర రహదారులు, పోలీసు తదితర శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు రక్తహీనతలపై బాలికలకు అవగాహన



**చేజర్ల అక్టోబర్ 17 (వార్తాప్రభ)** అంతర్జాతీయ బాలిక దినోత్సవంలో భాగంగా శుక్రవారం చేజర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పిల్లలందరికీ బాల్యవివాహాలు మరియు రక్తహీనత గురించి ఐసిడిఎస్ చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ ఎం పద్మ తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ మానసికంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందవలనంటే రక్తహీనత లేకుండా మంచి పోషకాలు ఉన్నటువంటి ఆహారాన్ని పిల్లలందరూ కూడా తీసుకొని ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని కోరారు. అలాగే హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు వన్ స్టాప్ సఖి 181 నంబర్లకు సమస్య వచ్చినప్పుడు కాల్ చేస్తే వారి యొక్క సహాయం పొందవచ్చునని పిల్లలందరికీ తెలిపారు. ఈ కార్యక్రమం నందు అంగన్వాడీ కార్యకర్తలు వేణుమాధవి జ్యోతి దేవి తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం** అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి పలువురు ఉద్యోగుల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఉద్యోగులు విన్నవించిన వివిధ సమస్యలను ఆయన ఓపిగ్గా ఆలకించి పరిష్కారంపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో మొత్తం 5 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని వాటిని సకాలంలో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## పొన్నపల్లి గ్రామంలో పొన్నపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ధార్మిక సమావేశం



**చెరుకుపల్లి మండలం అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల జిల్లా రేపల్లె సబ్బు డివిజన్ చెరుకుపల్లి మండలం పొన్నపల్లి గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో గ్రామ ధార్మిక సమావేశం మండల కన్వీనర్ జిల్లా దేవాలయాల ప్రముఖు శ్రీ పొన్నపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ జట్లు ద్వారా మన ఎస్ ఎస్ ఎఫ్ కార్యక్రమాలు విజయవంతం చేయాలంటే జట్టు సభ్యులు ఐక్యంగా ఉండి దేవాలయం కేంద్రంగా వారం వారం భజనలు సత్సంగాలు నగర సంకీర్తనలు సామూహి హారతులు తదితర కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గ్రామాలలో హిందువులలో ఐక్యతను పెంపొందించవచ్చుని సూచించారు. తద్వారా మతమార్పిడులను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ శ్రీ దుండి శ్రీనివాసరెడ్డి కిట్టు శ్రీనివాస్ రెడ్డి వారే నాంచార్ రెడ్డి మాతృమూర్తులు దానిమ్మ సముద్రాల అమ్మ తిరుపతమ్మ పార్వతి తదితరులు, గ్రామపంచాయతీ సభ్యులు పాల్గొన్నారు. రేపల్లె సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ మురళీకృష్ణ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.

## ఘనంగా వేద స్వస్తి కార్యక్రమం



**కాకినాడ** అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక విద్యుత్ నగర్ లో ఉన్న చల్లా వారి కళ్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రంమండపంలో శుక్రవారం సాయంత్రం ఈ వేద ఘనముగా వేద స్వస్తి నిర్వహించారు. ప్రముఖ వేద పండితులు నాగ మహాశయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తుల సంక్రమణం సందర్భంగా ఈ వేద స్వస్తిని జరిగింది. ఈ కార్యక్రమంలో నగర బ్రాహ్మణ ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల లో కెరీర్ గైడెన్స్ పై అవగాహన



**మచిలీపట్నం** అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి): కృష్ణా యూనివర్సిటీ లోని ఇంజనీరింగ్ కళాశాలలో స్టడీ గైడ్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి సునీత కడియాల ఆధ్వర్యంలో నిపుణుల బృందం ఉన్నతవిద్య, కెరీర్ గైడెన్స్ పై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని రాంభించిన ఉపకులపతి ఆచార్య కే రాంజీ మాట్లాడుతూ గత సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు నూటికి నూరు శాతం ప్రాంగణ ఎంపికల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఈసారి కూడా మరిన్ని బహుళజాతి సంస్థలను ప్రాంగణ ఎంపికల కోసం వర్సిటీకి తీసుకొస్తామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఆర్ఎం అమరావతి యూనివర్సిటీ నుండి విచ్చేసిన ఆచార్య జి వి చలం మాట్లాడుతూ గతం లోకంటే ఈ రోజుల్లో ఉన్నత విద్యకు వివిధ దేశాలకు వెళ్లడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు కావలసినన్ని సదుపాయాలు కల్పిస్తున్నాయని ముఖ్యంగా ఆడపిల్లలకు ఈ విషయంలో మరిన్ని వసతులు కల్పిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయ కుమారి మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన నైపుణ్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాల శిక్షణను ప్రతి సంవత్సరం మన కళాశాలలోనే నిపుణుల బృందంచే ఏర్పాటు చేస్తున్నామని, ఈ సంవత్సరం మరిన్ని ఎక్కువ తరగతులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నాం అని చెప్పారు... తర్వాత విద్యార్థులకు జరిగిన కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమంలో సునీత, నిపుణుల బృందం ఇంజనీరింగ్ తర్వాత విద్యార్థులకు అవసరమైన అన్ని విషయాలపైన అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. విద్యార్థులు సందేహాలను నివృత్తి చేయడం జరిగింది..

## మైనార్టీల సంక్షేమానికి బిజెపి కృషి

- బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాష
- షాబుఖారి దర్గాను సందర్శించిన భాష



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు మరియు మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సయ్యద్ భాష శుక్రవారం నాడు కొండపల్లి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ షాబుఖారి దర్గాను సందర్శించారు. ఆస్థాన పీఠాధిపతులు అల్తాఫ్ రజా వారిని సాదరంగా ఆహ్వానించి ఇస్లాం సంప్రదాయం ప్రకారం సన్మానించారు. దర్గాలో చాదర్ సమర్పించి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం షాబుఖారి బాబా నిత్య అన్నదాన లంగర్ ఖానా లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మైనార్టీల సంక్షేమానికి పెద్దపెట్ట వేస్తుందని తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం సంక్షేమానికి నిధులు కేటాయించిందని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. దర్గాను సందర్శించడం సంతోషకరంగా ఉందని, నిత్య అన్నదానం చేస్తున్న అల్తాఫ్ బాబా సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, బిజెపి నాయకులు శివకృష్ణ, షేక్ రఖీబ్, దాము భవాని,కునాల యుగంధర్, శానపతి నాగమణి, ఉపాధ్యక్షులు బొర్రా ప్రవీణ్ కుమార్, వళ్ళేం కృష్ణా కుమారి,సోషల్ మీడియా ఇంచార్జ్ చీకటి స్వాతి పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయానికి స్థలం ఇచ్చిన టీడీపి నాయకులు,

**రెడ్డిగూడెం** అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)):రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం గ్రామానికి లక్షల విలువ చేసే భూమి ని పంచాయతీ కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు నాదెళ్ల భాస్కర రావు కుమారుడు పిఎసిఎస్ అధ్యక్షుడు నాదెండ్ల చెన్నకేశవరావు( కేసి బాబు) మరియు శ్రీరాంపురం సర్పంచ్ అట్లూరి శ్రీనివాస రావు స్థలాన్ని ఇచ్చి దాతృత్వాన్ని చాటారు. రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం గ్రామానికి గ్రామపంచాయతీ గత ఐదు సంవత్సరాలు నుంచి లేనందున గ్రామ సంక్షేమం కొరకు అభివృద్ధి కొరకు కూర్చొని చర్చించుకునే వీలులేదని వీరు ఇరువురు మైలవరం శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది వెంటనే పెద్ద మనసుతో కృష్ణ ప్రసాద్ శ్రీరాంపురం గ్రామానికి పంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి ఇరువురి సొంత డబ్బులతో స్థలాన్ని కొనుగోలు చేయటం వెంటనే భవన నిర్మాణం కొరకు 7 సెంట్లు స్థలాన్ని వీరిరువురు కలిసి సుమారుగా 5 లక్షల రూపాయల విలువ చేసే స్థలాన్ని కొని రిజిస్ట్రేషన్ చేసి చేసిన పత్రాలను రెడ్డిగూడెం మండల అభివృద్ధి అధికారి టికెవి రమణ మరియు శ్రీరాంపురం సెక్రెటరీ రాజేష్ కి అందజేశారు అని తెలిపారు శ్రీరాంపురం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు



## రోబోటిక్స్‌తో మెరుగైన అవకాశాలు -దాసరి నరేంద్ర




**గురజాల/జి.కొండూరు :అక్టోబర్ 17** :(వార్తా ప్రభ ప్రతినిధి) రోబోటిక్స్ కోర్సులను నేర్చుకోవటం ద్వారా భవిష్యత్తులో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందొచ్చునని రోబోటిక్స్ ఎస్ఆర్ఎంయు ప్రయివేట్ లిమిటెడ్ అధినేత దాసరి నరేంద్ర అన్నారు. పల్నాడు జిల్లా గురజాలలోని శివానీ విద్యానికేతన్‌లో 'రోబోటిక్స్ కోర్సులు–నేర్చుకునేపద్ధతులు–ఉపాధి అవకాశాలు' అనే అంశంపై జరిగిన వర్కుషాపు లో ఆయన మాట్లాడారు. రోబోటిక్స్ స్టడీతో విద్యార్థుల కెరీర్‌కు ఏమాత్రం ఢోకా ఉండదన్నా రు. శాస్త్ర సాంకేతిక ప్రపంచం వేగంగా మారుతోందన్నారు. అందుకే నేడు ప్రతి రంగంలోనూ యంత్రాలు, రోబోలకు డిమాండ్ పెరుగుతోందని వివరించారు. పరిశ్రమలు ఆటోమేషన్, స్మార్ట్ టెక్నాలజీపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని గుర్తుచేశారు. క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అధునాతన టెక్నాలజీ మన రాష్ట్రానికి కూడా అందుబాటులోకి రానుందని తెలిపారు. భవిష్యత్తులో రోబోటిక్స్ కీలకమైన నైపుణ్యంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రోబోటిక్స్ నేర్చుకోవడానికి ఎస్ఆర్ఎంయు అనేక అద్భుతమైన అవకాశాలను అందిస్తోందన్నారు. ఫౌండేషన్ కోర్సు ద్వారా ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసాన్ని కవర్ చేస్తుందని వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బోధిస్తుండటం ద్వారా విద్యార్థులు పరిశోధనా ప్రాజెక్టులను సైతం సొంతంగా తయారుచేసే నైపుణ్యం వస్తుందన్నారు. భవిష్యత్తులో వారికి మంచి కెరీర్ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు నన్నారు. శివానీ విద్యానికేతన్ డైరక్టర్ ఆర్.రవి మాట్లాడుతూ విద్యార్థులకు స్మార్ట్ తయారీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స, డేటా అనలిటిక్స్ అంశాల్లో నరేంద్ర ఇచ్చిన శిక్షణ ద్వారా మంచి పరిణితి సాధించారన్నారు. చిన్ని రోబోలను నిర్మించటానికి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహాన్ని చూపించారు. ఆటోమేషన్ సిస్టమ్స్, మెషిన్ ప్రోగ్రామింగ్‌పై తమకు మంచి అవగాహన వచ్చిందని విద్యార్థినీ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్ లో త్వరలో ట్రామా సెంటర్ - ఎంపీ బాలశౌరి.



**మచిలీపట్నం** అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)పార్లమెంట్ సభ్యునిగా, లోక్ సభ సభార్డి నెట్ లేజిశ్లేషన్ చైర్మన్ గా మచిలీపట్నం ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎంపీ బాలశౌరి మంగళగిరి లోని ఎయిమ్స్ అభివృద్ధి కోసం మరో ముందడుగు వేశారు. ఎయిమ్స్ పాలక మండలి సభ్యునిగా నియమింపబడిన ఎంపీ బాలశౌరి ఎయిమ్స్ ప్రగతి కొరకు తన దైన శైలిలో ముందుకు తీసుకువెళుతున్నారు. గత నెలలో జరిగిన మంగళగిరి ఎయిమ్స్ పాలక వర్గ సమావేశములో పాల్గొన్న ఎంపీ బాలశౌరి ఆస్పత్రి కి వైద్యం కోసం వచ్చే వారికోసం మరిన్ని సదుపాయలు కల్పించాలని భావించారు. ఎయిమ్స్ నేషనల్ హై వే పక్కనే ఉన్నందున రోడ్డు ప్రమాద భాదితులను ఆదుకోవడం కోసం ఒక స్వతంత్ర ట్రామా విభాగం, రీసెర్చ్ వసతులతో కూడిన క్యాన్సర్ సెంటర్, క్రిటికల్ కేర్ విభాగాలు నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాశారు. ఎంపీ బాలశౌరి లేఖపై స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే మంగళగిరి ఎయిమ్స్ నందు ఎంపీ బాలసౌరి కోరినట్లుగా ఒక ట్రామా విభాగం, రీసెర్చ్ వసతులతో కూడిన క్యాన్సర్ విభాగం క్రిటికల్ కేర్ విభాగాలను వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రధానమంత్రి స్వాస్త్య సురక్ష యోజన ( %ూమీూ% ) కింద మంజూరు చేయనున్నట్లు తెలిపారు. లేఖపై వెంటనే స్పందించిన కేంద్ర ప్రభుత్వానికి, ఈ విషయంలో సహకారం అందించిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ పాత్రికేయుడు శాస్త్రికి స్టేట్ ఐకాన్ అవార్డు.



**మచిలీపట్నం** అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)యోగ మాస్టర్ ముదిగొండ శాస్త్రికి హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో గురువారం రాత్రి స్టేట్ ఐకాన్ అవార్డు ఇచ్చి సత్కరించారు. సింగపూర్ లో జరుగనున్నఅంతర్జాతీయ సాంస్కృతిక సదస్సుకు ముదిగొండ శాస్త్రిని ఆహ్వానించారు. స్టేట్ ఐకాన్ ఫోరం , హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు,హైకోర్టు న్యాయమూర్తి ఇంద్ర ప్రకాష్, తెలంగాణా సినీ ఫోటో,వీడియో గ్రాఫిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ రాజశేఖర్, సినీనటులు అంకిత బ్రహ్మ, స్నేహషాలు అతిథులుగా విచ్చేసి అవార్డు గ్రహీతలను సత్కరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో స్టేట్ విన్నర్ గా ప్రధాని , ముఖ్యమంత్రులతో కలసి యోగ ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకున్న సందర్భంగా ముదిగొండ శాస్త్రికి ఈ స్టేట్ ఐకాన్ అవార్డు ప్రదానం చేశారు.

## రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి 3వ డివిజన్ పరిధిలో ప్రభుత్వ బాలుర పాఠశాల నుంచి ఎర్రకట్ట బ్రిడ్జి వరకు వేసున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం నాడు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సాధ్యమైనంత త్వరగా, పూర్తి నాణ్యతతో నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఎప్పటినుండో రోడ్డు సరిగా లేకపోవడం స్థానికులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని ఎమ్మెల్యే చొరవతో రహదారి నిర్మాణం్ట పట్టారు. అనంతరం పాఠశాల వెనుక నివసించే వారికి దారికి ఇబ్బందిగా ఉండటం తో కల్వర్టు నిర్మించాలని స్థానికులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్,3వ వార్డు నాయకులు దామెర్ల వెంకట్రావు, చనుమోలు సత్యం భయ్యా రామోజీ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డీపీఆర్‌వో గా బి.తిరుమల బాధ్యతలు స్వీకరణ

**కామారెడ్డి,అక్టోబర్ 17.** (వార్తా ప్రభ ప్రతినిధి): కామారెడ్డి డీపీఆర్‌వో గా తిరుమల బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఆదిలాబాద్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. కామారెడ్డి డీపీఆర్‌వో నియమితులైన బి.తిరుమల కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 17( వార్త ప్రభ)** "సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు" అన్న నందమూరి తారక రామారావు ఆశయం నెరవేరుస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి, ఆనందంగా జీవించాలి,అనే ఉన్నత ఆశయంతో, విలువలతో కూడిన వైద్య సేవలు అందించుచున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశ జనార్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెనుగంచిప్రోలు మండలం శనగపాడు గ్రామం మరియు వెంగనాయకుని పాలెం గ్రామాల పరిధిలోగల శనగపాడు సచివాలయం వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 537మంది. వైద్య సేవలు పొంది ఉన్నారు. వారిలో కంటి వైద్య సేవలు పొందిన వారు 319 మందివారిలో కంటి లోపములు గుర్తించబడి కళ్లజోడులు అవసరమైన వారు 115 మంది, వీరందరికీ త్వరలో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కళ్ళజోడు అందజేయబడును.దృష్టి లోపం ఉండి శుక్లముల ఆపరేషన్ అవసరమైన వారు 53 మంది,అలాగే పొరలు ఉన్నవారు 6 మంది,మొత్తం 59 మందికి ఆపరేషన్ అవసరమైనవిగా గుర్తించబడినవి. వీరందరికీ త్వరలో శంకర నేత్ర చికిత్సలయం విజయవాడ వద్ద ఆపరేషన్లు చేయించబడునని పౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా నరసింహారావు తెలియజేశారు.జనరల్ వైద్య సేవలు పొందినవారు 218 మంది వీరిలో అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేయబడినవి.షుగరు రక్త బిపి పరీక్షలు 319 మందికి మరియు హిమగ్లోబిన్ (హెచ్ బీ) టెస్టులు 325 మందికి నిర్వహించబడి అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందించబడినవి.ఈనాటి కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ చింతల సీతారామయ్య , గ్రామ సర్పంచ్ కీసర సైదులు, గ్రామ టిడిపి అధ్యక్షులు పారుపల్లి రాధాకృష్ణ,మరియు చెరుకూరి శివరాం, కీసర రవికుమార్, ఎస్ఎంసి చైర్మన్ కోట సురేష్, బంక కుమార్, చిన్నబోయిన నరసింహారావు, వెంగనాయకుని పాలెం సర్పంచ్ భూమన నరసింహారావు, మరియు ఎస్సీ సెల్ నాయకులు జిల్లేపల్లి సుధీర్ బాబు, మాదినేని వెంకటరావు, పొందూరు శ్రీనివాసరావు,జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అన్న భత్తుల వెంకయ్య , మరియు శిబిర కో-ఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వివో ఏ లు, బుక్కీపర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొని సేవలు అందించారు.వీరందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామనిజయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ అన్నారు.

# నూజివీడు డివిజన్ పరుధిలో సామాజిక సమస్యల పరిస్కారానికి డిజిటల్ ఫ్లాట్ఫామ్

**48 గంటల్లో సమస్య పరిష్కారం:: సబ్ కలెక్టర్ బి.వినూత్న**





**ఏలూరు, అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు సబ్-డివిజన్ పరిధిలోని యువతీ యువకులకు తమ సృజనాత్మకత, డిజిటల్ నైపుణ్యాలు మరియు సామాజిక బాధ్యతను ప్రదర్శించడానికి »»FROM NUZVID WE LEAD" అనే ప్రత్యేక డిజిటల్ ప్లాట్ఫామ్ ప్రారంభించడం జరిగిందని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న చెప్పారు. నూజివీడు సబ్-కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యువతకు డిజిటల్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా అవుట్‌రీచ్, సృజనాత్మక ఆలోచనలు, సమాజంపై సానుకూల ప్రభావం చూపే మార్గాలు గురించి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ ఈ ప్లాట్ ఫాం ద్వారా యువత ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవా చర్యలు,ప్రజా సమస్యలు మరియు విజయాలను ప్రజలకు చేరవేయడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఈ డిజిటల్ ప్లాట్ఫామ్ ద్వారా సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్, డిజిటల్ మీడియా, కంటెంట్ క్రియేషన్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్, వీడియో,ఫోటో డాక్యుమెంటేషన్ ల ద్వారా, ప్రభుత్వం తో పాటు నూజివీడు అభివృద్ధిలో భాగస్వాములు అవ్వవచ్చన్నారు. తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఇది గొప్ప అవకాశం అన్నారు.ఈ ఫ్లాట్ ఫామ్ ద్వారా యువత, డిజిటల్ సోషల్ మీడియా ఆశక్తి ఉన్నవారు పాల్గొని సామాజిక దృక్పధంతో తమవంతుగా సమాజంలో జరిగే పరిణామాలు సమస్యలు యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిస్కార మార్గాలు, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పై మరియు యువత ఎదుర్కొంటున్న పెద్ద సమస్య డ్రగ్స్ పై ఏ విదంగా పోరాడాలి ఎలా మత్తు పదార్థాల నుండి బయట పాడాలనే దానిపై ఒక డార్క్ మెంట్ తయారు చేసి అందజేస్తే దానిలో 100 మంది ప్రతిభను చూసి 20 మందిని గుర్తించి అంతిమంగా 5గురిని నియమిస్తామన్నారు. ఈ ప్రజెంటేషన్ 20నిమిషాలు ఉండాలని అన్నారు. మరియు డ్రగ్స్ వ్యతిరేకించే లోగో ఒకటి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ 5గురు సామాజిక కార్యకర్తలు గా పనిచేస్తారన్నారు. వీరికి ఒక ప్రశంసా పత్రం కూడా అందిస్తామన్నారు.మొదటిగా శానిటేషన్ పై దృష్టిపెట్టి నూజివీడు డివిజన్లలో మొత్తం స్వచ్ఛ నూజివీడు డివిజన్ చేయాలనే లక్ష్యంతో పని చేయిస్తానన్నారు. సోషల్ మీడియా ఆశక్తి ఉన్నవారు డివిజన్లలో శానిటేషన్ ఎక్కడ అసుభ్రముగా ఉన్న ఈ ఫ్లాట్ ఫామ్ ద్వారా తెలియజేస్తే 48 గంటల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు.ఈ ఫ్లాట్ ఫామ్ ద్వారా రానున్న రోజుల్లో నూజివీడు దసరా ఉత్సవాల కీర్తి ప్రతిష్ట, దేశ నలుమూలలా వ్యాప్తి చెందడానికి కృషి చేస్తామన్నారు.మరియు నూజివీడు మామిడి గొప్పదనాన్ని సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ ఫ్లాట్ ఫామ్ ద్వారా మంచి మంచి ఆలోసనలు సమాజానికి అందించాలని. సమాజ అభివృద్ధి లో తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ఈ వేదిక ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ ఫ్లాట్ ఫామ్ ద్వారా నూజివీడు డివిజన్ స్వచ్ఛ డివిజన్ అవ్వాలని. పూర్తి శానిటేషన్ పూర్తి ఆరోగ్యమైన నూజివీడు డివిజన్ చేయాలని, ఏ విధమైన సమస్యలు లేని డివిజన్ చేయాలని, డిజిటల్ నూజివీడు చేయాలని నా లక్ష్యం నా డ్రీమ్ అని సబ్ కలెక్టర్ అన్నారు. ఈ వేదిక ద్వారా నూజివీడు డివిజన్ పరిధిలోని సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్ మరియు యువత కూడా నూజివీడు అభివృద్ధిలో భాగస్వామి అవుతూ, ప్రజలకు వారి యొక్క సృజనాత్మకతో కూడిన ఆలోచనలు సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం యొక్క సేవలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా ఉండడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్ మరియు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నూజివీడు సబ్ కలెక్టర్ బి,వినూత్న తెలిపారు.

# బుడగ జంగాల వాహనాలు నరకానికి ఆనవాళ్లు.......

- ద్విచక్ర వాహనాలకు సౌండ్ బాక్సులు.
- పట్టించు కొనీ ప్రభుత్వ అధికారులు





**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 17( వార్త ప్రభ )** బుడగ జంగాల వాహనాలు నరకానికి ఆనవాళ్లు. ద్విచక్ర వాహనాలకు సౌండ్ బాక్స్ లు హెల్మెట్ లేకుండా మైనర్లే వాహనాలు నడుపు తున్నారు.ప్రజల ప్రాణాలు తీస్తున్న వాహనాలు.. అదేమనీ ప్రశ్నిస్తే వారిపై దాడులు అరాచకాలు..చంపేస్తాం... డబ్బులు ఇస్తాం అనే తీరులో బుడగ జంగాల వ్యవహార శైలి..ఇటు పోలీసులు గానీ రవాణా శాఖ అధికారులు కానీ చర్యలు శూన్యం... రోజుకో యాక్సిడెంట్ తో ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా వున్నవి.సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో మనుషులు నిద్ర లేవకముందే స్టవ్ల బాగు చేస్తామని గొడుగులు రిపేర్ చేస్తామని ఇలా అనేక రకాలుగా సౌండ్ బాక్స్ లతో జంగాలు మోటార్ సైకిల్ కు పెద్ద పెద్ద సౌండ్ బాక్స్ లు పెట్టి హోరెత్తిస్తుంటారు. కానీ ప్రజలకు ఉపయోగపడే పనులు బాగానే ఉన్నా ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాల్లో గాని పట్టణ ప్రాంతాల్లో గాని జంగాలు పాత సామాన్లు కొనేవాళ్లు ఎక్కువ శాతం మైనర్లు ఫుల్లుగా మద్యం సేవించడం కనీసం వాహనాలకు లైసెన్సులు కూడా లేకుండా అధిక శబ్దంతో పాటలు పెట్టుకుంటూ రహదారులపై వెళ్తున్నారు. కనీసం ప్రక్కవారిని కూడా చూడకుండా ఇష్టం వచ్చిన రీతిలో వాహనాలు నడుపుతూ ప్రజల ఇబ్బంది కలుగ జేస్తున్నారు. వీటివలన ఇటీవల ఎన్నో ప్రమాదాలు జరిగి మనుషులు మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు ఇటీవల వీరి వల్ల చాలామందికి ప్రమాదాలు జరిగి మంచాన ఉన్న పరిస్థితులు ఉన్నాయి. మక్కపేట శనగపాడు తదితర ప్రాంతాల్లో కూడా ప్రమాదాలు చేయటం డబ్బులు చెల్లించటం మరలా యధా స్థితిగా మద్యం సేవించి కనీస వాహనాలకు లైసెన్స్ లేకుండా మైనర్లు నడపటం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత పోలీసు అధికారులు కానీ రవాణా శాఖ అధికారులు కానీ ఇలాంటి వాటిపై దృష్టి పెట్టకపోవడం విచారకరం పెనుగంచిప్రోలు పరిసర ప్రాంతాల్లో పొలాల్లో డేరాలలో నివాసం ఏర్పరచుకొని ప్రొద్దున్నే అధిక సౌండ్ తో సౌండ్ బాక్స్ లు పెట్టి వెళ్తూ ఇలా ప్రమాదాలు చేస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని ఈ పాత సామాన్లు అమ్మే వాహనాలపై నిఘా వేసి సౌండ్ బాక్సు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. లేకుంటే వీరి వల్ల మరి కొంత మంది ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు..

# సుప్రీంకోర్టు జడ్జిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించిన దళిత సంఘాలు**




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డా బి.ఆర్ గవాయి పై దాడి చేసిన వారిని కేసు వెంటనే అరెస్ట్ చేయాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వాడికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని కోరుతూ ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు కు దళిత సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి, విహెచ్పిఎస్ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ దాడి రాజ్యాంగం మీద జరిగిన దాడిగా భావించాలని, ఇలాంటి వాటిని ఉపేక్షిస్తే చట్టాలపై నమ్మకం పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు పులి దిలీప్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు మొండితోక విజయ్ మాదిగ, 14 వ డివిజన్ కౌన్సిలర్ నల్లమోతు లక్ష్మీ, నూర్ భాషా, నల్లమోతురావు రవి బాబు, యతాకుల బాబురావు, నంబూరి డానియల్, పులి రవి, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# జోగి నోరు అదుపులో పెట్టుకో. - శాసనసభ్యులు యార్లగడ్డ హెచ్చరిక




**గన్నవరం : అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి జోగి రమేష్ నోటిని అదుపులో ఉంచుకోవాలని చంద్రబాబు సహా కూటమి నాయకులపై అవాకులు చావాకులు పేలితే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హెచ్చరించారు. శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సహచర ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి యార్లగడ్డ మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి వయసున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్న జోగి రమేష్ గడ్డి తింటున్నావా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ మెప్పుకోసం చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్ళినది జోగి దమ్మంటే ఇప్పుడు చంద్రబాబు ఇంటి గేటును తాకాలని సవాల్ విసిరారు. అధికారంలో ఉన్నప్పుడు పిచ్చిప్రేలాపనలు మాట్లాడిన వైసీపీ నాయకులందరూ కనుమరుగయ్యారని నకిలీ మద్యం కుంభకోణంలో చిక్కుకున్న జోగి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చెల్లరేగిపోయిన వైసీపీ నాయకులు తీరా అధికారం పోవడంతో కనుమరుగయ్యారని దింతో వైసీపీ కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని విమర్శించారు. అడ్డు అదుపు లేకుండా తప్పులు చేయటం తీరా దొరికిపోతే కులానికి ఆపాదించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న కులం వేరైనప్పటికీ తన రాజకీయ గురువు ఆచార్య ఎన్జీరంగా గుంటూరులో ఓటమి చెందితే లచ్చన్న తన పదవికి రాజీనామా చేసి తన గురువును అక్కడ నుంచి గెలిపించుకున్నారని అంతటి ఆదర్శభావాలున్న కులంలో పుట్టిన జోగి రమేష్ నేడు ఆ కులాని కే మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్నారని యార్లగడ్డ దుయ్యబట్టారు. విజయవాడలోని వైసిపి నాయకులకు చెందిన బార్ లో నకిలీ మద్యం సేవించి పదిమంది చనిపోయారని నకిలీ బ్రాండ్లకు వైసీపీ మూలస్తంభంగా ఉందని విమర్శల వర్షం కురిపించారు. నాసిరకం మద్యం తయారుచేసి ప్రభుత్వ దుకాణాల ద్వారా విక్రయించడంతో రాష్ట్రంలో వేలమంది ప్రాణాలు బలిగొన్న ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందని ఆరోపణలు గుప్పించారు. ఇప్పటికైనా జోగి రమేష్ చేసిన తప్పు ఒప్పుకొని బుద్ధిగా ఉండాలని యార్లగడ్డ హితవు పలికారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధి లో హీరోయిన్ రాశి..



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 17( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని శుక్రవారం కుటుంబ సమేతంగా హీరోయిన్ రాశి దర్శించుకున్నారు. సుమారు 16 సంవత్సరాల క్రితం అమ్మవారికి ముడుపు కట్టుకొని వెళ్లానని, ఇక్కడ ముడుపు కట్టుకుంటే ఏ కోరికైనా తీరుతుందని, అదేవిధంగా నాకు పాప పుట్టాలని కోరుకున్న,ఆ కోరిక నెరవేరిన సందర్భంగా ఈరోజు అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని అమ్మవారి మొక్కు చెల్లించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు,దేవస్థానం అధికారులు ఎంత వైభవంగా అమ్మవారిని దర్శనాన్ని కల్పించార ని వారిని కొనియాడారు.అనంతరం ఆలయ పూజారులు అమ్మ వారి శేష వస్త్రాలు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# ఎక్సైజ్ పోలీసుల అదుపులో జనసేన కార్యకర్త

**కల్తీ మద్యం కేసులో వెంకట సాయి ఏజెన్సీలో తనిఖీలు**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** కల్తీ మద్యం కేసులో ఇబ్రహీంపట్నానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త దేవబత్తుల నాగబాబును ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఫెర్రీ రోడ్డులోని నివాసం కింద వెంకట సాయి ఏజెన్సీ పేరుతో నాగబాబు వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఫినాయిల్ తో పాటు పలు చిరు ఉత్పత్తులను హోల్ సేల్ గా సప్లై చేస్తున్నట్లు సమాచారం. ఎక్సైజ్ పోలీసులు నాగబాబును అదుపులోకి తీసుకోవడంతో లిక్విడ్ ఏదైనా సప్లై చేశారా? లేక ఇంకేమైనా కారణం ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధన్ వ్యాపార లావాదేవీలను గతంలో నాగబాబు చూసుకునే వాడని చెబుతున్నారు. ఇప్పటి వరకు వైసీపీ, టీడీపీ వార్ గా నడిచిన కల్తీ మద్యం కేసులో ఇప్పుడు జనసేన కార్యకర్తను అదుపులోకి తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

**ఎక్సైజ్ పోలీసుల దురుసు ప్రవర్తన**



ఇబ్రహీంపట్నంలో వెంకట సాయి ఏజెన్సీని తనిఖీలు చేస్తుండగా వీడియోలు, ఫొటోలు తీస్తున్న మీడియా ప్రతినిధులపై ఎక్సైజ్ పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. మీడియా ప్రతినిధుల ఫోన్లు లాక్కున్న ఎక్సైజ్ అధికారి ఫొటోలు వీడియోలు తొలగించాలని బెదిరించాడు. అంతేకాకుండా మీడియా ప్రతినిధులపై కేసు పెట్టాలని హుకుం జారీ చేశాడు. దీంతో మీడియా ప్రతినిధులు ఎక్సైజ్ అధికారులతో వాగ్వాదానికి దిగడంతో వెనక్కి తగ్గి ఫోన్లు తిరిగి ఇచ్చేశారు. ఎక్సైజ్ పోలీసుల తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితులకు సహకరించే విధంగా ఎక్సైజ్ అధికారుల ప్రవర్తన ఉందని స్థానికులు మండిపడుతున్నారు. తనిఖీల సమాచారం తెలుసుకుని కవరేజ్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులకు వివరాలు తెలపకుండా వెళ్లిపోవడం అనుమానాలకు తావిస్తోంది. గురువారం రాత్రి ఏఎన్ఆర్ బార్ లో మరోసారి తనిఖీలు చేసిన ఎక్సైజ్ పోలీసులు మీడియా ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేశారు. మీడియాను ఉద్దేశించి అద్దేపల్లి జనార్ధన్ ను నాశనం చేశారుగా అంటూ ఓ ఎక్సైజ్ అధికారి వ్యాఖ్యానించడం నివ్వెరపరిచింది. నిందితులకు కొమ్ము కాసే విధంగా ఎక్సైజ్ అధికారుల తీరు ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న ఎక్సైజ్ అధికారులపై ప్రభుత్వం విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో ప్రాజెక్టు నమూనాలపై పోటీలు



**మైలవరం అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ అండ్ ఆంట్రప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రోటోజోన్ 2 కె 25 పోటీలు శుక్రవారం ముగిసాయి.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని వివిధ విభాగాల నుంచి 81 టీములు పాల్గొన్నాయి. వీరంతా సృజనాత్మకత,సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని ఆంట్రప్రెన్యూర్‌షిప్ వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రోటోటైప్ ఆధారిత పరిశోధన ప్రాధాన్యత గురించి విపులంగా వివరించారు. డా.వి.సూర్యనారాయణ,డీన్ ప్లేస్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్, విద్యార్థులను ఉత్సాహపరుస్తూ పరిశ్రమలతో అనుసంధానం, ఆవిష్కరణాత్మక ఆలోచనల ప్రాధాన్యతను ప్రస్తావించారు.ఇంక్యుబేషన్ సెంటర్ ఇన్‌ఛార్జ్, కన్వీనర్ డా.ఎ.నరేంద్ర బాబు,ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్,ఆంట్రప్రెన్యూర్‌షిప్ ప్రాముఖ్యతను వివరించారు.ప్రోటోజోన్ 2 కె 25 యొక్క మోటో ను వివరిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత ఆవిష్కరణాత్మక ఆలోచనల పట్ల అవగాహన కల్పించారు.చివరిగా ఉత్తమమైన ప్రాజెక్ట్ ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు.

# మద్యం అనధికారిక విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటాం

**-ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాస్**

**బెల్ట్ షాపులను ప్రోత్సహించవద్దని వైన్ షాపుల యజమాను ఆదేశించిన ఎక్సైజ్ సిఐ**



**మైలవరం:అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక నియోజకవర్గంలోని మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో మద్యం అనధికారిక విక్రయాలు జరిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మైలవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాస్ హెచ్చరించారు.ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండలాల్లో అనధికార మద్యం విక్రయాలపై శుక్రవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు.ఈ దాడుల లో రెడ్డిగూడెం మండలం చెందిన మురళీకృష్ణ వద్ద 07 మద్యం సీసాలు,అలాగే ఎన్ఫోర్స్మెంట్ విజయవాడ వారిచే జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామంలో కంచర్ల రామకృష్ణ అనే వ్యక్తి వద్ద ఏడు మద్యం సేసాలను స్వాధీనం చేసుకునిఇరువురిని అరెస్టు చేయడం జరిగిందని శ్రీనివాస్ వెల్లడించారు.మైలవరం స్టేషన్ పరిధిలోని వైన్ షాపుల యజమానులకు,నౌకర్నామాదారులతో సమావేశమై బెల్ట్ షాపులను ప్రోత్సహించవద్దని వారిని ఆదేశించారు.బెల్ట్ షాపులకు మద్యం అమ్మినట్లయితే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందన్నారు.అధికార మద్యం విక్రయాల ద్వారానే కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నందున ప్రజలు కూడా అనధికార మద్యం విక్రయాలు (బెల్టు షాపుల) ద్వారా మద్యం కొని సేవించి, బెల్ట్ షాపుల్నిప్రోత్సహించవద్దని ఎక్సైజ్ సీఐ విజ్ఞప్తి చేశారు.

# ఏపీ సాక్స్ వారి ఆదేశాల మేరకు హెచ్ ఐ వి నియంత్రణ అవగాహన సదస్సు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొట్టి శ్రీరాములు కాలేజీలో ఇంజనీరింగ్ విద్యార్థులకు కౌన్సిలర్ సైకాలజిస్ట్ శ్రీమతి కళ్యాణి దేవిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు హెచ్ ఐ వి నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో హెచ్ఐవి నాలుగు మార్గాల ద్వారా వస్తుందని ఆ నాలుగు మార్గాలు కలుషిత రక్త మార్పిడి అసురక్షిత లైంగిక సంపర్కం ద్వారా కలుషిత సూదులు సిరంజులు వాడుట వలన హెచ్ఐవి తో ఉన్న తల్లి నుండి బిడ్డకు ఈ నాలుగు మార్గాల ద్వారా హెచ్ఐవి వైరస్ వ్యాపిస్తుందని వివరించారు. అలాగే ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి గైడ్ ఫౌండేషన్ ఫర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు మేనేజర్ రామారావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా క్షయ వ్యాధి వ్యాప్తి చెందకుండా క్షయ వ్యాధి రోగ లక్షణాలు గురించి కొత్తపేట టిబి యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ పోతల ఫ్రాన్సిస్ , మరియు హెల్త్ సూపర్వైజర్ లలిత కుమారి, విద్యార్థులకు టీబీ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు,విద్యార్థినిలు 300 మంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎన్టీటీపీఎస్ మెయిన్ గేటు ఎదుట కార్మికుల నిరసన



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ స్ట్రగుల్ కమిటీ పిలుపు మేరకు ఎన్టీటీపీఎస్ మెయిన్ గేటు ఎదుట కార్మికులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ - 129) రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ రావు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ఉద్యోగ, కార్మికుల ప్రయోజనాలు కాపాడటానికి, సమస్యల పరిష్కారానికి వివిధ యూనియన్లు స్వతంత్రంగా మరియు జేఏసీలుగా ఏర్పడి కృషి చేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రత్నారావు, రత్న కిషోర్, శంషార్ వలీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీబీసీ ఆధ్వర్యంలో గుంటూరులో స్వచ్ఛోత్సవ్







**గుంటూరు(పి.ఐ.బి.),అక్టోబరు 17 (వార్తాప్రభ) :** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, గుంటూరు క్షేత్ర కార్యాలయం గుంటూరులోని ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో రెండు రోజులపాటు "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛోత్సవాలను నిర్వహించింది. ఎస్ హెచ్ ఎస్ 2025 మరియు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలలో భాగంగా సీబీసీ గుంటూరు కార్యాలయం నిర్వహించిన ఈ కార్యక్రమాలలో గుంటూరులోని సిల్వనస్ స్టాల్ గర్ల్స్ స్కూల్ మరియు లూర్డ్స్ హైస్కూల్‌లకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి అడుగులోనూ స్వచ్ఛతను ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. రమేశ్ చంద్ర విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కూడా విద్యార్థుల బాధ్యతేనని ఆయన గుర్తుచేశారు. పరిశుభ్రమైన పాఠశాలలు, శుభ్రతపరమైన అలవాట్లు విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని రమేశ్ చంద్ర పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల భాగంగా, సీబీసీ గుంటూరు లూర్డ్స్ హై స్కూల్‌లో క్విజ్ పోటీలు, అలాగే స్టాల్ గర్ల్స్ హైస్కూల్‌లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించింది. క్విజ్ విజేతలు మరియు శుభ్రతా కార్యక్రమాలలో పాల్గొన్న వాలంటీర్లకు సీబీసీ అధికారి రమేశ్ చంద్ర బహుమతులు ప్రదానం చేసారు. స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో భాగంగా విద్యార్థులు తమ పాఠశాల ప్రాంగణంలో కనీసం రెండు గంటల పాటు స్వచ్ఛందంగా శుభ్రతా కార్యక్రమాలలో పాల్గొంటామని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. స్టాల్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి. ఆనంద కుమారి మరియు లూర్డ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం. బాలశౌరి, పాఠశాల అధ్యాపకులు తమ తమ పాఠశాలల ప్రాంగణాలలో నిర్వహించిన ఎస్.హెచ్.ఎస్. 2025 కార్యక్రమాలలో సీబీసీ సిబ్బంది సి హెచ్ కోటేశ్వర రావు, డి. సత్య శివప్రసాద్ లతో కలిసి శ్రమదానం చేశారు.

# నాణ్యమైన వస్త్రాలకు మారుపేరు "రామ్‌రాజ్" కాటన్

## గుడివాడలో రామ్‌రాజ్ కాటన్ షోరూం ప్రారంభం..



**గుడివాడ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** నాణ్యమైన వస్త్రాలకు మారు పేరు రామ్‌రాజ్ అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) గుడివాడ ప్రెసిడెంట్ డా॥ మాగంటి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఆర్.టి.సి. బస్టాండు రోడ్డులో ప్రముఖ వస్త్ర తయారీ కంపెనీ రామ్‌రాజ్ కాటన్ షోరూమ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. తరువాత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో గుడివాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, గుడివాడ ప్రెసిడెంట్ టి.ఎన్.వి. సాంబశివరావు పాల్గొన్నారు. మొదటి కొనుగోలును శ్యామలాంబ మోడ్రన్ రైస్ మిల్స్ మేనేజింగ్ పార్టనర్ గొడవర్తి శివరామకృష్ణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంప్రదాయ దుస్తులకు రామ్‌రాజ్ సంస్థ ఎంతో పేరు గడించిందని వెల్లడించారు. ముఖ్యంగా అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటాయన్నారు. కావున వినియోగదారులు రామ్‌రాజ్ వస్త్ర దుకాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రామ్‌రాజ్ కాటన్ ఛైర్మన్ కేఆర్ నాగరాజన్ మాట్లాడుతూ రామ్‌రాజ్ కాటన్ ఉత్పత్తులైన ధోతీలు, చొక్కాలు, బనియన్లను మృదువైన కాటన్‌తో తయారైనందున యాంటీ బ్యాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్‌లను నివారిస్తాయన్నారు. దక్షిణ భారతదేశంతో పాటు దేశవ్యాప్తంగా ధోవతీల అమ్మకాలలో రామ్‌రాజ్ కాటన్ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుందని వివరించారు. నాణ్యత, సాంప్రదాయ దుస్తులకు రామ్‌రాజ్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఏటా అమ్మకాల వృద్ధి 25 శాతంగా ఉండటం హర్షణీయమన్నారు. కాటన్ వస్త్రాలకు రామ్‌రాజ్ బ్రాండ్‌గా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బ్రాంచ్ మేనేజర్ రాకేష్, రామ్‌రాజ్ ప్రతినిధులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాన్ని కాపాడే శక్తి రక్తానికి మాత్రమే ఉంది

## -ఐఎంఎ గుడివాడ శాఖ అధ్యక్షుడు మాగంటి




**గుడివాడ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** మనిషి ప్రాణాన్ని కాపాడే శక్తి ఒక్క రక్తానికి మాత్రమే ఉంటుందని ఐ.ఎం.ఎ గుడివాడ ప్రెసిడెంట్ డా॥ మాగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుడివాడ మరియు ఏ.పి. వాలంటరీ బ్లడ్ సెంటర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ పొట్లూరి గంగాధరరావు ఐ.ఎం.ఎ హాల్ నందు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ క్యాంపుని ఐ.ఎం.ఎ గుడివాడ ప్రెసిడెంట్ డా॥ మాగంటి శ్రీనివాస్ చేతుల మీదగా ప్రారంభించబడినది. ఈ సందర్భంగా డా॥ మాగంటి, ఇతర వైద్యులు మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఏ.పి. వాలంటరీ బ్లడ్ సెంటర్ల సంయుక్త ఆధ్వర్యంలో రక్తాదాన శిభిరానికి దాతలు ముందుకు వచ్చి రక్తాన్ని అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తం అందించడం అంటే మరోకరి ప్రాణం పోయడమే న్నారు. ఈ క్యాంపు నందు ఐఎంఎ గుడివాడ శాఖ సెక్రటరీ డా॥ పొనుకొల్లు శ్రీనివాస్, ట్రెజరర్ డా॥ దేవరపల్లి సూరజ్ ట్రెజరర్, వైస్ ప్రెసిడెంట్ డా॥ ఉండవల్లి సురేష్ బాబు డా॥ పి. వంశీ కృష్ణ, డా॥ పి. రామకృష్ణ ప్రసాద్, డా॥ సోమూరి రాజా, డా॥ యమ్ అజయ్ రాజు లు పాల్గొని స్వయంగా రక్తదానం చేసినారు. అలాగే సుందరయ్య మెడికల్ ఆఫీసర్ ఏ.పీ. వాలంటరీ బ్లడ్ సెంటర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్యాంపు నందు శిరోమణి పవర్ లిఫ్టర్ మరియు రఘు పారిశ్రామికవేత్త, జ్యోతి పాలిటెక్నిక్ కాలేజ్ కలవపాముల మరియు గుడివాడ ఏ.ఎన్.ఆర్. కాలేజ్ మరియు గుడివాడ ఇంజనీరింగ్ కాలేజీ స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఈ శిబిరం నందు 65 మంది రక్త దానం చేయడం జరిగినది.

# మెడివ్యాలీ,లయన్స్ క్లబ్ సౌజన్యంతో శేరీ నరసన్నపాలెం లో ఉచిత వైద్య శిబిరం




**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్, మెడివ్యాలీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ సంయుక్త సౌజన్యంతో శుక్రవారం ఎన్ ఎన్ పాలెంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడివ్యాలీ ఎం డి , హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పంచకర్ల రమేష్ చక్రవర్తి పి.ఎం. జె.ఎఫ్, ఆధ్వర్యంలో జరిగిన ఈ మెడికల్ క్యాంప్ లో షుగర్ వ్యాది పరీక్షలు,రక్తపోటు పరీక్షలు, కార్డియాలజీ , డెంటల్ తదితర పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందించారు. ఈ శిభిరానికి అనూహ్య స్పందన వచ్చింది. రాజుగారి నరసన్నపాలెం, శేరీనరన్నపాలెం గ్రామస్తులు 182 మంది ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడపా అంజిబాబు , లయన్స్ నాయకులు బోయపాటి పూర్ణ చంద్రరావు, చలసాని వెంకటేశ్వరరావు,కళ్ళేపల్లి నారాయణరావు, కలపాల రంగారావు,మత్తి సాంబశివరావు, తాడి రంగారావు,అడపా దేవుల బాబు,ఉప సర్పంచ్ పుసునూరి సాంబశివరావు , అడపా సతీష్ , అడపా యుగేశ్వరారావు ,కమ్మిలి సూర్యనారాయణ మూర్తి,కంపసాటి కొండ తదితరులు పాల్గొన్నారు. ఈ శిభిరం లో డాక్టర్లు డా.పంచకర్ల సుధ (చెవి ముక్కు ,గొంతు ) డా.జె.అభిషేక్ (ఆర్థోపెడిక్), డాక్టర్.వినీల (గైనకాలజిస్ట్) , డా.స్పందన (డెంటల్), డైటీషియన్ పి.హర్ష శిబిరం లో పాల్గొని తమ అమూల్యమైన సేవలందించారు.ఈ వైద్య శిభిరం నిర్వహించటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తులంతా సంతోషం వ్యక్తం చేశారు.

# పశుసంపద అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు : సర్పంచ్ అడపా అంజిబాబు






**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** పశుసంపద ను అభివృద్ధి చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నాయని శేరినరసన్నపాలెం సర్పంచ్ అడపా అంజిబాబు అన్నారు. శుక్రవారం శేరినరసన్న పాలెం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్, ఆంధ్ర ప్రదేశ్ లైవ్ స్టాక్ దవలప్మెంట్ ఏజెన్సీ, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరం ను అడపా అంజిబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎన్నో కష్టనష్టాలకు లోనై పసుసంపదను పెంచుతున్నప్పటికి పశువులకు వచ్చే వ్యాధులను అరికట్టి ప్రభుత్వాలు రైతుకు సహాయ సహకారాలు అందిస్తున్నాయని అన్నారు. పశు సంవర్ధక శాఖ బాపులపాడు అసిస్టెంట్ డైరెక్టర్ , డాక్టర్ మన్నే ప్రమిలారాణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ఒక క్యాంప్ నిర్వహిస్తున్నామని చెప్పారు ఆంధ్ర ప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ పెయ్య దూడల పథకం కు తమవంతు సహాయంగా కృష్ణా మిల్క్ యూనియన్ సబ్సిడీ ఇసున్నారని తెలిపారు. ఎస్. ఎన్. పాలెం కె. సీతారాం పురం, గ్రామంలోని పశువులకు వివిధ రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంకా డాక్టర్ వై. హరిత డిఎల్ డి ఎ, , కానుమోలు పశు వైద్యాది కారిణి డాక్టర్ ఈ. రేవతి , మిల్క్ సొసైటీ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం , ఉప సర్పంచ్ పుసులూరి సాంబశివరావు , మాలావతుల శ్రీనివాసరావు , మేకల సాంబశివరావు, పాడి రైతులు,పశు సంవర్ధ క శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై.. కూటమినేతల విస్తృత ప్రచారం

● వ్యాపార, వాణిజ్య సంస్థల వద్దకు వెళుతూ.. ప్రజలకు అవగాహన కల్పిస్తు..

● జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలు వివరించే కరపత్రాలు పంపిణీ చేసిన గుడివాడ నాయకులు..





**గుడివాడ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కూటమి నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. పట్టణ వ్యాప్తంగా సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని కూటమి నాయకత్వం శుక్రవారం చేపట్టింది. ఈ సందర్భంగా వ్యాపార, వాణిజ్య సంస్థల వద్దకు వెళ్లిన నాయకులు జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలు వివరించే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. జీఎస్టీ తగ్గింపుతో తగ్గిన ధరల వివరాలను వ్యాపారస్తులు ప్రజలకు తెలియజేయాలని కూటమి నాయకులు సూచించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మీడియాతో మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం వస్తు సేవల పన్ను (జిఎస్టి) తగ్గించి ప్రజలకు పన్నుల భారం నుంచి ఉపశమనం కలిగించిందన్నారు. గతంలో కమర్షియల్, సెంట్రల్, స్టేట్, వ్యాట్ వంటి అనేక పన్నులు ఉండేవని, అయితే 2014లో ఒకే దేశం ఒకే పన్ను విధానంతో నాడు కేంద్ర ప్రభుత్వం జిఎస్టి అమలు చేసిందని నాయకులు గుర్తు చేశారు. జీఎస్టీ తగ్గింపుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ అది ప్రజల ఆదాయంగా చేరిందన్నారు. నిత్యావసర వస్తువులపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామన్నారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలపై పట్టణ స్థాయి నుంచి గ్రామాల స్థాయి వరకు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేకూరు జగన్మోహన్రావు, పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, నందివాడ మండల అధ్యక్షులు సన్యాసిరావు, గోకవరపు సునీల్, జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, లింగం ప్రసాద్, పెద్ది వీరభద్రయ్య, సాంబయ్య, మెరుగు మోజెష్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, మజ్జాడ నాగరాజు, దేవేంద్రుడు, జబీన్, లోయ వాసు, నిమ్మగడ్డ సత్యసాయి, బూరాడా మధుసూదన్ రావు, నేరుసు కాశీ, కొత్త వీరయ్య, పోలసి ఉమా, విశ్వనాథ్, దాసు శ్యామ్, రెడ్డి షణ్ముఖ, రోహిణి కుమార్, తులసి రాణి, గొర్ల శ్రీలక్ష్మి, సునీత, జయశ్రీ, ప్రశాంతి, శైలజ, నరేంద్ర, కోడూరు ప్రభు, దేవాది నాగేశ్వరరావు, కొలుసు సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**తప్పుడు ప్రచారాలతో వైసీపీ గందరగోళం సృష్టిస్తోంది..** గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గారి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం వల్ల మధ్య తరగతి కుటుంబాలకు వ్యాపారస్తులకు వినియోగదారులకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందన్న విషయాన్ని కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు శుక్రవారం ఉదయం గుడివాడ పట్టణం లోని వ్యాపారస్తులు కలిసి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిని మరియు ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరుగుతున్న మంచిని వైసిపి చూసి ఓర్వలేక తమ యొక్క పేటీఎం నాయకుల చేత రాష్ట్ర ప్రజలకు విష ప్రచారాన్ని ప్రచారం చేస్తుందని ఇది వైసిపి పార్టీ వారికి మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఐదు సంవత్సరాలు అధికారమిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక గాలికి వదిలేస్తే ఈ రోజున కూటమి ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రానికి ప్రజలకి ఎంతో మేలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# గుడివాడ రోటరీ క్లబ్ వారిచే వితరణలు

● విద్యార్థినికి రు॥ 60 వేల విలువ కలిగిన లాప్టాప్.. గోశాలలో వేల రూపాయల విలువ చేసే దాణా పంపిణి..



**గుడివాడ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** స్థానిక రాజేంద్రనగర్ జీవి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాలులో ధనేకుల ఇంజనీరింగ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న అంకితకు 60 వేల రూపాయల విలువ కలిగిన లాప్టాప్ ను రోటరీ సభ్యుల ఆర్థిక సహాయంతో అందచేశారు. అలాగే గాయత్రీ గోశాలలో ఆవుల వెంకట నాగ మారుతి కుమార్ కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో ఆవులకు దాణాను అందజేశారు. పై కార్యక్రమంల్లో రోటరీ అధ్యక్షులు యలమంచిలి నాగేశ్వరరావు, కార్యదర్శి గుళ్లపల్లి కిరణ్ బాబు పూర్వ అధ్యక్షులు యలమంచిలి రెడ్డయ్య చౌదరి, టిఎన్ రాజశేఖర్, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి, సుబ్రహ్మణ్యేశ్వర రావు పలువురు రోటరీ నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాము 'కార్యదక్షత'కు నిదర్శనం సి.సి. రోడ్ల నిర్మాణం : గ్రామ అధ్యక్షుడు మహేష్

## హర్షం వ్యక్తం చేస్తున్న వలివర్తిపాడు, గూడెం ప్రజలు..



**గుడివాడ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని వలివర్తిపాడు గ్రామం గూడెం ప్రాంతంలో ఇన్నాళ్ళకు తమ గ్రామంలో పక్కా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పడేందుకు అడుగులు పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో పియమ్ఏజెఏవై పథకం కింద గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామం గూడెం ప్రాంతంలో 92.50 లక్షల అంచనా వ్యయంతో 1.20 కిలోమీటర్ల మేర పక్కా సిసి డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సన్నాహాలు జరిగాయి. 100శాతం ఎస్సీ జనాభా కలిగిన ఈ గూడెం ప్రాంతంలో ప్రభుత్వాలు ఎన్ని మారినా ఎంతమంది ఎమ్మెల్యే లు వచ్చిన తీరని మురుగు నీటి మరియు పారిశుధ్య సమస్య ఈరోజున రాము చొరవతో పరిష్కరింపబడడం నిజంగా ఆయన కార్యదక్షతకు నిదర్శనం అని వలివర్తిపాడు గూడెం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభించేందుకై క్షేత్రస్థాయి పరిస్థితులను ఆర్‌డబ్ల్యుఎస్ డిఈఈ వి. సత్యనారాయణ, ఏ.ఈ. కిస్మత్ రాణి మరియు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ లు పరిశీలించడం జరిగింది. శాసనసభ్యులు రాము ఆధ్వర్యంలో వలిర్తిపాడులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.. అందులో ఒకటి ఈ సిసి డ్రైనేజీలు వలివర్తిపాడు గూడెం ప్రజల అందరి తరుపున వెనిగండ్ల రాము కు తెలుగు యువత ఉపాధ్యక్షులు గుడివాడ, గ్రామపార్టీ అధ్యక్షులు దొండపాటి మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# కోడూరు గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం

## -రూ.10 వేలు విలువగల మందులు, ఇంజక్షన్లు ఉచితంగా పంపిణీ







**జి.కొండూరు,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా శతవర్ష జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం పరిధిలోని కోడూరు గ్రామంలో విజయవాడలోని సీతారామపురం శ్రీ సత్య సాయి బాబా ట్రస్టు నిర్వాహకులు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వంగూరి ప్రసాద్ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మైలవరం డివిజన్ పశు వైద్య అసిస్టెంట్ డైరెక్టర్ వి.హరిహరనాథ్, వెలగలేరు పశువైద్యాధికారి డి.హరీష్ లు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య ఉన్నతాధికారి వి.హరిహరనాథ్ మాట్లాడుతూ పశుపోషకులు మూగ జీవాలు పెంపకం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాటికి తరచూ వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి సకాలంలో వాటికి వైద్యం చేయించడం ద్వారా రోగాలబారి నుంచి బయట పడవచ్చునని తెలియజేశారు. మూగజీవాలకు సంక్రమించే వ్యాధులు, నివారణ గురించి పశు వైద్యులు పశుపోషకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం రూ. 10,000 విలువ గల మందులు, ఇంజక్షన్లను సీతారామపురం శ్రీ సత్య సాయి బాబా ట్రస్టు నిర్వాహకులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 251 గొర్రెలు, 4 పశువులు చూడు కట్టుకొనుటకు, 2 పశువులకు చూడు పరీక్షలు,ఎదకు వచ్చిన వాటి కి 2 వీర్యం ఇంజెక్షన్ , 17 పశువులు నత్తల నివారణకు,పొదుపు వాపు 1 పశువు,8 పశువు లు ఎదకు రావడం కొరకు అలాగే మేత మేయని 14 పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దత్తత గ్రామాల ఇంచార్జ్ టీజేఆర్ గుప్తా, సేవా దళ్ ఇంచార్జ్ ఎన్. తులసీరామ్, గోపాలమిత్ర డి. అర్జున్,వై. లిఖిత , సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంతీదేవి పండుగ




**తోట్లవల్లూరు,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** కుంతీదేవి పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ సూచించారు. మండలంలోని పాముల లంకలో కుంతీదేవి పండుగ గురువారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన గ్రామోత్సవంలో అనిల్ కుమార్ పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు. జడ్పిటిసి సభ్యుడు జొన్నల రామ్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మేల్లంపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్ శిలం రమేష్,పార్టీ నాయకులు చింతలపూడి గవాస్కర్ రాజు, సోలే నాగరాజు, పోనుగుమాటి శ్రీకాంత్, తూమాటి విజయ్, సోలే ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం

**-జనసేన పార్టీ అధ్యక్షులుగా సామినేని ఉదయభాను పూర్తి చేసిన సందర్భంగా సంబరాలు నిర్వహించిన జన సైనికులు**



**విజయవాడ, అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుగా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ప్రమాణస్వీకారం చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. సంవత్సరకాలంలో ఎన్టీఆర్ జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. నాయకుల్ని కార్యకర్తలను సమన్వయం చేస్తూ, జిల్లాలో జనసేన పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన వారికి అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసిన వారికి పార్టీ ప్రాధాన్యత ప్రకారంగా నామినేటెడ్ పోస్టులలో కూడా అవకాశం ఇస్తుందని స్పష్టం చేశారు. నామినేటెడ్ పోస్టులు దక్కని వారికి పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో రెండో భారీ పుణ్యక్షేత్రమైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి సంబంధించి పాలకమండలి సభ్యులు ఎన్టీఆర్ జిల్లాకి చెందిన పద్మావతి ఠాకూర్ కి, తంబలపల్లి రమాదేవికి అవకాశం లభించిందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలకు సంబంధించి ప్రతి నెల ఒక నియోజకవర్గంలో సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, ఏపీ ఐ ఐ సీ డైరెక్టర్ మండలి రాజేష్, సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, సెంట్రల్ ఆంధ్ర జోన్ కో కన్వీనర్ కొప్పిరెడ్డి సూర్యనారాయణ మూర్తి, నగర కార్పొరేటర్లు మహాదేవ అప్పాజీ, మరుపిళ్ల రాజేష్, అత్తులూరి పెదబాబు, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, స్టాలిన్, రూరల్ మండల అధ్యకులు పొదిలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు..

## -ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్..

- మోపిదేవి దేవస్థానం కోనేరు వద్ద రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం.
- కేశ ఖండన శాల, టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన.





**మోపిదేవి/అవనిగడ్డ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, మోపిదేవి పుణ్యక్షేత్రానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం సుప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఎదుట ఉన్న స్వామి వారి కోనేరు ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సీజీఎఫ్ నిధులు రూ.కోటి ఇరవై లక్షలతో నూతనంగా కేశ ఖండనశాల, టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వేద మంత్రోచ్చారణల మధ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపిదేవి దేవస్థానంలో భక్తుల సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతి రోజు పెద్దసంఖ్యలో తరలివస్తున్న భక్తుల కోసం ఇప్పటికే చేపట్టిన భక్తుల కోసం గదులు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి కావచ్చినట్లు తెలిపారు. ఇంకా భక్తుల కోసం దాతలు ముందుకు వస్తే వారి పేరుతో గదులు, కాటేజీలు నిర్మించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఏర్పాటుకు దాతలు సహకరించి దేవస్థానం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రోత్సాహంతో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. తొలుత ఆలయ ఆవరణలోని నాగపుట్టలో పాలు పోసి శ్రీ స్వామివారిని బుద్ధప్రసాద్ దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ, నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, ముఖ్య అర్చక బుద్ధు సతీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగులచవితి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి శ్రేణులు, ప్రజాప్రతినిధులు, భక్తులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పాత్ర ఎంతో కీలకం

- అభినందన సభలో ఎస్పీ ప్రశంస
- ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా సీనియర్ జర్నలిస్టులకు సత్కారం





**తిరుపతి,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. సామాజిక మాధ్యమాలను కూడా మంచి పనుల కోసమే వినియోగించాలని ఆయన సూచించారు. ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ అరవ జయపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సుధీక్ష గ్రూప్ కంపెనీల అధినేత, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ – డా. వి.వి గిరిల మనవడు డాక్టర్ గౌరవరం సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొని ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, విశ్రాంత లెక్చరర్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి. నారాయణస్వామి హాజరై మాట్లాడారు. సమాజ అభివృద్ధి శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా సహకారం మరువలేనిదని ఎస్పీ అన్నారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులు అందించే సహాయం ఎంతో విలువైనదని, ఎప్పటికీ గుర్తుండిపోయేదని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. మీడియా సహకారంతోనే ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. శాంతిభద్రతలు, జిల్లా అభివృద్ధి వంటి అంశాలలో అధికారులకు మీడియా తన వంతు సహకారం అందిస్తుందన్నారు. డాక్టర్ సుబ్రమణ్య శర్మ మాట్లాడుతూ, సామాజిక, రాజకీయ సంఘటనలను ప్రజల ముందుంచడంలో మీడియా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. జర్నలిస్టులకు సహకరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. తన సంస్థల ద్వారా ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించానని వివరించారు. ఈ సందర్భంగా జర్నలిజం ప్రాముఖ్యతను వివరించేలా అరవ జయపాల్ రాసిన చైతన్య గీతాన్ని కళాకారులు చలపతి, సుమతి, కృష్ణకుమారి బృందం ఎంతో చక్కగా ఆలపించారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు, ఉప సంపాదకులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వెటరన్ జర్నలిస్టులు, విశ్రాంత పాత్రికేయులు, కవులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోడూరుపాడు లో ఘనంగా జరిగిన గంగానమ్మ విగ్రహా ప్రతిష్ట

## తరలివచ్చిన వేలాదిమంది భక్తులు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గంగానమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది..అగమాచార్య శ్రీ పరాశరం రామకృష్ణమాచార్య పర్యవేక్షణలో అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య యంత్రస్థాపన అనంతరం గంగానమ్మతల్లి విగ్రహప్రతిష్ట నిర్వహించారు. విశేషఅలంకరణలోని గంగానమ్మతల్లి ముందుగా గోమాతదర్శనానంతరం దాతలు, ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు పొంగళ్ల నైవేద్యంతో పసుపు, కుంకుమ, నూతనవస్త్రాలను గంగానమ్మతల్లికి నివేదించారు. గంగానమ్మతల్లి ప్రత్యేక పూజలో వేద మంత్రోచ్చారణల మధ్య యంత్రస్థాపన అనంతరం గంగానమ్మతల్లి విగ్రహప్రతిష్ట నిర్వహించారు. విశేషఅలంకరణలోని గంగానమ్మతల్లి ముందుగా గోమాతదర్శనానంతరం దాతలు, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. మహిళలు పొంగళ్ల నైవేద్యంతో పుసుపు, కుంకుమ, నూతనవస్త్రాలను గంగానమ్మతల్లికి నివేదించారు.చుట్టుప్రక్కల గ్రామాల నుండి తరలివచ్చిన వేలాదిమంది భక్తులకు, గ్రామస్తులకు మహా అన్నసమారాధన నిర్వహించారు.

# గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ కి గర్వకారణం - తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు ఫలితమే గూగుల్ ఏఐ డేటా సెంటర్ తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేశారని తెలిపారు.లక్షా ముప్పైముడువేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకురావడం లో నారా లోకేష్ చరిత్ర తిరగరసారని తెలిపారు చంద్రబాబు నాయుడు మైక్రోసాఫ్ట్ హైదరాబాదులో ఏర్పాటు చేస్తే,ఎలా అభివృద్ధి అయిందో ప్రస్తుతం మన రాష్ట్రం కూడా అదేవిధంగా ముందుకు వెళ్తుంది అని తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ యువతకి ఉపాధి అవకాశాలు తీసుకురావడంతో నారా లోకేష్ కి యువత అంత రుణపడి ఉంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో చంద్రబాబు నాయుడు ముందుచూపు కి నిదర్శనం తెలిపారు.

# వ్యాసరచన పోటీలలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విజయభేరి

**-మష్రూమ్ రెసిపీ తయారీలో మొదటి స్థానం కైవసం చేసుకున్న సుజిని**



**మైలవరం,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** విజయవాడలో శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల వారిచే ఆర్గనైజ్ చేయబడిన అంతర్జాతీయ సెమినార్ సందర్భంగా "నెక్స్ట్ జనరేషన్ టు డ్రగ్ డిస్కవరీ మరియు పర్సనల్ లైఫ్" అనే అంశంపై నిర్వహించిన వివిధ పోటీలలో మైలవరం డాక్టర్. లకిరెడ్డి హనీమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు విజయాభేరి మోగించారు. కళాశాలలో బీఎస్సీ వృక్షశాస్త్ర మొదటి సంవత్సరం విద్యార్థిని గాయని వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి శుక్రవారం తెలిపారు. అలాగే ఇదే సెమినార్లో మష్రూమ్ రెసిపీ తయారీ పోటీలలో బిఎస్సి వృక్షశాస్త్రం మొదటి సంవత్సరం విద్యార్థిని సుజిని మొదటి స్థానం కైవసం చేసుకున్నట్లు వెల్లడించారు.కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జె.రాముడు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు,కళాశాల అధ్యాపకులు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులను అభినందించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు..



**గుడివాడ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ఎన్.టి.ఆర్. స్టేడియం క్రీడా ప్రాంగణము నందు ఆట బొమ్మలు, క్రీడా రంగానికి సూపర్ బహుమతి ఇచ్చిన ఎన్.డి.ఎ. ప్రభుత్వం క్రీడా వస్తువులు మరియు ఆట బొమ్మలపై 12% నుండి 5% జి.యస్.టి. తగ్గించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమమం గురించి ప్రజలకు క్రీడాకారులకు అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం శుక్రవారం రోజున స్పోర్ట్స్ స్టాల్లు ఎగ్జిబిషన్ రూపేన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమములో స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, జాయింట్ సెక్రటరీ కిలారపు రంగ ప్రసాద్, గుడివాడ యమ్.డి.ఒ. విష్ణు ప్రసాద్, డివిజనల్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ (యమ్.ఇ.ఒ.) తదితరులు పాల్గొన్నారు. వీరందరూ కూడా క్రీడాకారులకు, పిల్లలకు ఇప్పుడు క్రీడా సామగ్రి, ఆటబొమ్మలు మరింత చవకగా లభ్యమవుతాయని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఇంతటి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# జీఎస్టీ తగ్గుదలతో ప్రజలకు మేలు



**తోట్లవల్లూరు,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులైన ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకుని సూపర్ జీఎస్టీ విడుదల చేయటంతో ఉన్నత వర్గాలతో పాటు సామాన్యులు సైతం హర్షం ప్రకటిస్తున్నారని మండల పరిషత్ అధికారి కేఎస్ రవికాంత్ అన్నారు. మండల కేంద్రమైన తొట్లవల్లూరు ప్రధాన కూడలి లో వ్యాపారస్తులకు సూపర్ జీఎస్టీ పై శుక్రవారం అవగాహన కలిగించారు. ప్రజలకు మేలు జరిగే ఈ జనరల్ టాక్స్ విధానంతో వినియోగదారులు ఖర్చులు తగ్గి వారికి ఆదాయ వనరులు పెంపొందించుకుని మరియు మరో అవసరానికి జీఎస్టీ తగ్గుదలతో మిగిలిన వనరుల్ని వినియోగించుకునేందుకు ఉపయోగపడుతుందని రవికాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ప్రభుత్వ%శీ% ప్రకటించిన సూపర్ జీఎస్టి అమలు జరిపి విక్రయాలు జరపాలని వ్యాపారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నార్త్ వల్లూరు, సౌతవల్లూరు సచివాలయాల ఎమ్మెస్కేలు ఎం విజయలక్ష్మి, ఏ దుర్గ భవాని, మహమ్మద్ కమల్ బాషా,వల్లూరు సుదర్శన్ రావు, పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో 26న బీసీ సంఘాల యాక్షన్ ప్లాన్

**-బి. సి.నాయకులు జక్కా శ్రీనివాస్ యాదవ్**




**విజయవాడ,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈరోజు విజయవాడలోని బీసీ కుల సంఘాల సమావేశంలో కీలక తీర్మానం చేయడం జరిగింది. ఏక వాక్య తీర్మాణంగా పార్లమెంటులో బీసీ బిల్లుకు చంద్రబాబు మద్దతు ప్రకటించాలని తీర్మానించడం జరిగింది ఈనెల 26వ తేదీన ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా విజయవాడ వేదికగా బీసీ కుల సంఘాల సమావేశం లో పార్లమెంటులో బీసీ బిల్లు సాధన దిశగా జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందనీ బీసీ నాయకులు జక్కా శ్రీనివాస్ యాదవ్ "వార్తా ప్రభ "కు తెలిపారు.

# ప్రత్యక్ష సాక్షిపై నింద మోపటం తగదు

## -వైసీపీ నాయకులు ఆగ్రహం



**విస్సన్నపేట,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** నకిలీ మద్యం తయారీ కేంద్రాన్ని డంపింగ్ యార్డులో పట్టించిన మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ పై అసత్య ప్రచారాలు ప్రచారం చేస్తూ తిరిగి ఆయనను దోషిగా చిత్రీకరించడం దురదృష్టకరమని వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులు పెడితే దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల సంయుక్త సహకారంతో న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. నీరు రంగు స్పిరిట్ కలిపి కాలి బాటిళ్లు అమ్మకాల జరుపుతూ ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్న వారిని చట్టప్రకారం శిక్షించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి ముంగా జయరాజు, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కోపల్లి జయకర్ బాబు, గౌడ సంఘం నాయకులు చింత గుంట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చురుగ్గా ఎస్.టి.యు సభ్యత్వ నమోదు



**తోట్లవల్లూరు, అక్టోబరు 17 (వార్తాప్రభ) :** ఎస్ టి యు తోట్లవల్లూరు మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలం లో వివిధ గ్రామాల్లో శుక్రవారం జరిగింది. బొడ్డపాడు, వల్లూరు పాలెం, రొయ్యూరు, తోట్లవల్లూరు, చాగంటిపాడు ,బద్రిరాజుపాలెం గ్రామాల్లో ఎస్ టి యు నాయకులు సభ్యత్వ నమోదును చురుగ్గా నిర్వహించారు. 12వ పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డి.ఎ లు వెంటనే చెల్లించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, వెంటనే ఐ.ఆర్ 30% ప్రకటించాలని, యాప్ లో భారాన్ని తగ్గించాలని ఎస్.టి.యు కృష్ణా జిల్లా అధ్యక్షుడు పీకా ఇమ్మానుయేలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు, మండల అధ్యక్షుడు ఐ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి రవి ,ఆర్థిక కార్యదర్శి బాల ప్రసాద్ రాజు, కంకిపాడు మండల ప్రధాన కార్యదర్శి జి. సాంబశివరావు ,జిల్లా కౌన్సిలర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్...



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 17 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామంలో ఎపి ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు శ్రీ.యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలు మేరకు గ్రాములో సూపర్ సిక్స్ %-% సూపర్ జివిస్టి పై అవగాహన కరపత్రాలను డోర్ టు డోర్ అందజేసి కార్యక్రమం టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను శ్రీ సాయి శ్రీనివాసా ట్రేడర్స్ అధినేత చిలకపాటి రత్నభూషణ్ రావు (పండు)కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేగిరెడ్డి నరసింహారావు (నాని),పొట్లూరి ఫణి, యలమంచిలి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188